నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

తెలంగాణ ప్రజల ప్రాధాన్యతా క్రమంలో ప్రధాని ఎందుకు ఉండాలి..: కేటీఆర్

హైదరాబాద్ మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) : కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ట్విట్ చేశారు. విభజన హామీలు అమలు చేయని ప్రధాని నరేంద్ర మోదీపై కేటీఆర్ మండిపడ్డారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీపసుపు బోర్డుమెట్రో రెండో దశలేదని ప్రధాని చెప్పారు

.ఐటీఐఆర్, గిరిజన యూనివర్సిటీ,బయ్యాం ఉక్కు ఫ్యాక్టరీ, రాష్ట్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వమని మోదీ చెప్పారు. తెలంగాణకు ఏదీ ఇచ్చేది లేదని మోదీ సర్కార్ చెప్పిందని కేటీఆర్ వివరించారు. ప్రధాని ప్రాధాన్యతలో అసలు తెలంగాణే లేనప్పుడు.. తెలంగాణ ప్రజల ప్రాధాన్యతా క్రమంలో ప్రధాని ఎందుకు ఉండాలి.. అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణలో ఆ దిక్కుమాలిన పార్టీ ఎందుకుండాలి.అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

హైదరాబాద్ శుక్రవారం 31-3-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 176 పేజీలు:6 వెల: రూ.1/-

శ్రీరామనవమివేళ బావిలో పడి ఆరుగురు భక్తుల మృతి...

–ప్రధానమంత్రి నరేంద్ర మోగ్రాన్జంతి

ఇండోర్ మార్చ్30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్:శ్రీరామనవమివేళ మధ్యప్రదేశ్ఇండోర్ స్నేహ్ నగర్ పటేల్ నగర్ శ్రీ బోలేశ్వర్ మహాదేవ్ ఝూలేలాల్ మందిరంలోఘోర ప్రమాదం జరిగింది. దేవాలయంలోని మెట్ల బావి వద్ద భక్తులు పూజలు చేస్తుండగా పైకప్పు కూలిపోయింది. దీంతో భక్తులు బావిలో పడిపోయారు. ఇప్పటివరకూ 15 మందిని కాపాడారు. ఆరుగురు చనిపోయినట్లుగా అధికారులు నిర్ధారించారు. రెస్క్యూ టీమ్ సహాయక చర్యలు కొనసాగిస్తోంది. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు.ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోగ్రాన్జంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తోప్రధాని మాట్లాడారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని కోరారు. మరోవైపు కలెక్టర్, కమిషనర్‌లతో మాట్లాడిన చౌహాన్ ఘటనపై విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది.మరోవైపు ఘటనపై పలువురు కేంద్ర మంత్రులు, రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు.

మరోసారి విజృంభిస్తోన్న కరోనా..24 గంటల వ్యవధిలో 3 వేల కొత్త కేసులు

న్యూ డిల్లీ మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్)దేశంలో కరోనా వైరస్ మరోసారి విజృంభిస్తోంది. రోజురోజుకూ కొత్త కేసుల్లో భారీ పెరుగుదల కనిపిస్తోంది. తాజాగా కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. 24 గంటల వ్యవధిలో కొత్త కేసులు మూడు వేలకు పైనే నమోదయ్యాయి. గురువారం ఉదయం వరకు 1,10,522 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు చేయగా.. 3,016 పాజిటివ్ కేసులు బయటపడ్డాయి.దాదాపు ఆరు నెలల తర్వాత ఈ స్థాయిలో కొత్త కేసులు నమోదు కావడం ఇదే మొదటి సారి. గతేడాది అక్టోబర్ 2వ తేదీన 3,375 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. తాజా కేసులతో మొత్తం కరోనా బారిన పడిన వారి సంఖ్య 4,47,12,692కి చేరింది. కాగా నిన్నటితో పోలిస్తే (నిన్న 2151 కేసులు) కొత్త కేసుల్లో 40 శాతం పెరుగుదల కనిపిస్తోంది. ఇక దేశంలో రోజూవారీ కొవిడ్ ఇన్‌ఫెక్షన్‌లో 50 శాతం పెరుగుదల కనిపిస్తోంది.ప్రస్తుతం దేశంలో 13,509 కేసులు యాక్టివ్ (ంఇబితిలవ అజీబవబ)గా ఉన్నాయి. మహమ్మారి కారణంగా ఇప్పటి వరకు 4,41,68,321 మంది కోలుకున్నారు. బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు 24 గంటల వ్యవధిలో 14 మంది మృతి చెందారు. మహారాష్ట్రలో ముగ్గురు, ఢిల్లీలో ఇద్దరు, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకరు, కేరళలో ఎనిమిది మంది చనిపోయారు. దీంతో దేశంలో మొత్తం మరణాల సంఖ్య 5,30,862గా నమోదైంది.ఇక ఇప్పటివరకు నమోదైన మొత్తం పాజిటివ్ కేసుల్లో 0.03 శాతం యాక్టివ్‌గా ఉన్నాయని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. రికవరీ రేటు 98.78 శాతంగా, మరణాలు 1.19 శాతంగా ఉన్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 220.65 (220,65,92,481) కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది.

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు అండగా సీఎం కేసీఆర్ : ఎమ్మెల్యే కోరుకంటి చందర్

కరీంనగర్, మార్చి 30: తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి సింగరేణి ని అన్ని విధాల ఆదుకుంటున్న సీఎం కేసీఆర్ కాంట్రాక్టు కార్మికులకు సైతం అండగా నిలుస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే) కోరుకంటి చందర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే నివాసంలో గురువారం తెలంగాణ సింగరేణి కాంట్రాక్టు కార్మికులు బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి ముఖంలో ఆనందం నింపుతూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని వెల్లడించారు. సింగరేణి సంస్థలో కార్మికుల వారసులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.

సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు మడ్డీ శ్రీనివాస్, నాయకులు చంద్రమౌళి దొమ్మేటి వాసు పాల్గొన్నారు. తీన్మార్ మల్లన్న టీం నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో సాయి సురేష్, విజయ్, రాకేష్ ,రవి కిరణ్, సాయి తదితరులు ఉన్నారు.

చరిత్రలో నేటినిజం



కం॥ పావనమగు పదములకో
జీవమ్మును బూసి నట్టి చిన్నతు నుఱదో
"ఆవుల సాంబ శివాయని
సేవించెద బాలుడనగ శ్రీపతి మందారున్

(మార్చి 31 కవి కపిలవాయి లింగమూర్తి జననం..)

–రాధశ్రీ

సెల్:9494481210

అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

–మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో పట్టువస్త్రాల సమర్పణ

– వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణ జోగినిలు, హిజ్రాలు, శివపార్వతులు

రాజన్న సిరిసిల్ల, మార్చి 30: (నేటినిజం ప్రతినిధి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీరాజరాజేశ్వర ఆలయంలో గురువారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణానికి మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో అధ్యక్షురాలు రామతీర్థపు మాధవి స్థానిక ఎమ్మెల్యే రమేష్ బాబు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయ చైర్మన్ ఛాంబర్ ముందు ప్రత్యేకంగా ముస్తాబు చేసిన వేధికపైకి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి, గర్భగుడిలోంచి ఆలయాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కళ్యాణవేదికకు భజాభజంత్రీలతో తీసుకువచ్చారు. ఈ కళ్యాణతంతులో ఆచార్యదంపతులుగా మరింగంటి కరుణశ్రీ–విజయసారధి వ్యవహరించారు. ఆలయంలో పండితులు శ్రీ సీతారామచంద్రమూర్తుల ఉత్సవ విగ్రహాలకు నెత్తిన జీలకర్ర బెల్లం పెట్టి బాసింగం, పటు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సుమూహూర్తం లో ఉదయం 11.59 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 వరకు శ్రీ సీతారామకళ్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీరామచంద్ర మూర్తివారి హస్తాలతో సీతమ్మవారికి మంగళ్య ధారణ కార్యక్రమం నిర్వహించగా, పెద్దఎత్తున తలంబ్రాలను భక్తులు చల్లారు. శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా దేశం నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో వేములవాడకు చేరుకున్న శివపార్వతులు, హిజ్రాలు, జోగినిలు సీతారాముల కళ్యాణం రోజున శివుడుని పెళ్లాడడం విశేషం. ఈ కళ్యాణంలో హిజ్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కళ్యాణాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు, పోలీసులు అన్ని సౌకర్యాలు కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, అధికారులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కేసులో ఇరికిన వ్యక్తిని జైలు నుంచి విడిపించిన ఎంఐఎం నేతలు

కరీంనగర్, మార్చి 30: (నేటినిజం ప్రతినిధి): నగరంలోని కారఖాన గడ్డ, అశోక్ నగర్ కు చెందిన ఆటో డ్రైవర్ ఎండి. అహ్మద్ పాషా అనే వ్యక్తి ఒక కేసులో జైలుకు వెళ్లి నాలుగు నెలలు శిక్ష అనుభవించాక, ఇతడిని విడిపించే వారు ఎవరు లేక జైలులో మగ్గుతున్న విషయం తెలుసుకున్న కరీంనగర్ ఎంఐఎం అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సూచనల మేరకు, ఎంఐఎం కార్పొరేటర్ శర్ఫుద్దీన్, నాయకుడు కరీంబాబా విడిపించారు. అహ్మద్ పాషా అనే వ్యక్తి ఆటో కిరాయికి వెళ్లిన నేపథ్యంలో, నిజమైన ముద్దాయిలతో యుక్తంగా కేసులో ఇరుక్కున్నాడు. జైలు శిక్ష ముగిశాక, ఇతడిని విడిపించే వారు ఎవరు లేకపోవడంతో జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు ఇఫ్తార్ సామాగ్రి, నమాజ్ సామాగ్రి అందించేందుకు వెళ్లిన ఎంఐఎం నేతలకు, జిల్లా జైలు సూపరిండెంట్, జైలర్ లు, శిక్ష ముగిసిన సదరు వ్యక్తి గురించి చెప్పగా..స్పందించిన ఎంఐఎం నేతలు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తమ స్వంత ఖర్చులతో జమానత్ లు చేయించి, న్యాయవాది ఫీజు చెల్లించి బెయిల్ ఇప్పించారు. బుధవారం అహ్మద్ పాషా జైలు నుంచి విడుదల అయి.. గురువారం ఎంఐఎం కార్యాలయంలో గులాం అహ్మద్ హుస్సేన్ ను, కార్పొరేటర్ శర్ఫుద్దీన్, కరీంబాబా లను కలిసి కృతజ్ఞతలు తెలిపాడు. భవిష్యత్ లో ఎలాంటి చెడు పనులు, తప్పులు చేయకుండా, సత్ప్రవర్తనతో జీవితం గడపాలని, స్వయం కృషితో బ్రతకాలని పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటించాలని, బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీ ల కోసం, ఎంఐఎం పార్టీ దేశవ్యాప్తంగా విస్తరించి, అభివృద్ధి చెందాలని రంజాన్ మాసంలో ప్రార్థనలు చేయాలని గులాం అహ్మద్ హుస్సేన్ దిశానిర్దేశం చేశారు.

ఆదిలాబాద్‌లో ఉత్సాహంగా శ్రీరాముని శోభాయాత్ర

ఆదిలాబాద్, మార్చి 30: శ్రీరామ నవమి సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో గురువారం శ్రీరాముని శోభాయాత్ర ఉత్సాహంగా, వైభవంగా కొనసాగింది. జోగు రామన్న యువసేన ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో నిర్వహించిన శోభాయాత్రను ఎమ్మెల్యే జోగు రామన్న ,గోపాలకృష్ణ మఠాధిపతి యోగానంద సరస్వతితో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన యువకులు కాషాయ జెండాలను చేతపట్టుకుని ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. శోభాయాత్రలో యువకులు జై శ్రీరాం నినాదాలతో హోరెత్తించారు. బీఆర్ఎస్ యువ నాయకుడు జోగు మహేందర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర కొనసాగగా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

శ్రీ సీతారాముల జీవితం ప్రపంచానికి ఆదర్శం : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, మార్చి 30: శ్రీ సీతారాముల జీవితం ప్రపంచానికి ఆదర్శమని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శ్రీ రామ నవమి వేడుకల సందర్భంగా వరంగల్ జిల్లా పర్వతగిరి, రాయపర్తి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మాటేడు, తొర్రూరు, నాంచారి మడూరు, తదితర దేవాలయాల్లో జరిగిన కల్యాణోత్సవాలకు ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావుతో కలసి హాజరయ్యారు.

వల్మీడికి భద్రాచలానికి మించిన వైభోగం రాబోతుందని పేర్కొన్నారు.పాలకుర్తి, బమ్మెర, వల్మీడి ల పై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ఈ ఆలయాన్ని అభివృద్ధి చేసే అవకాశం దక్కడం తన అదృష్టంమని పేర్కొన్నారు.

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నే దేవాలయాలకు పూర్వ వైభవం వస్తుందని అన్నారు.ప్రముఖ చారిత్రక, ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా వల్మీడి దేవాలయం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులు స్వామివారికి వట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు.

హెచ్-1బీ వీసా జీవిత భాగస్వాములకు గుడ్‌న్యూస్

వాషింగ్టన్ మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): అమెరికాలో హెచ్–1బీ వీసా ఉన్న భారతీయులు ఆ వీసా ఉన్న వారి జీవితభాగస్వాములుకూడా ఉద్యోగులు చేసుకోవచ్చు అని తాజాగా ఓ న్యాయమూర్తి తీర్పును ఇచ్చారు. ఒకరకంగా ఈ ఆదేశాలు భారతీయ టెకీలకు భారీ ఊరట కల్పించింది. అమెరికాలో ఉన్న టెక్నాలజీ కంపెనీలు చాలా వరకు హెచ్–1బీ వీసాలను జారీ చేస్తాయి. ఇండియాచైనా లాంటి దేశాలకు చెందిన వేలాది మంది ఉద్యోగులపై ఆ కంపెనీలు ఆధారపడుతాయి.అయితే గతంలో ఒబామా ప్రభుత్వంజారీ చేసిన ఆదేశాలను రద్దు చేయాలని కోరుతూ సేవ్ జాబ్స్ యూఎస్ఏ అనే సంస్థ కోర్టును ఆశ్రయించింది.

హెచ్–1బీ వీసా ఉన్న భాగస్వాములు కూడా ఉద్యోగం చేసుకోవచ్చు అన్న నిబంధన ఎత్తివేయాలని ఆ సంస్థ కోరింది. అయితే ఆ పిటిషన్‌ను అమెరికా జిల్లా జడ్జి తాన్యా చుక్టన్తిరస్కరించారు.హెచ్–1బీ వర్కర్ల వల్ల తమకు ఉద్యోగాలు రావడం లేదని సేవ్ జాబ్స్ యూఎస్ఏఆరోపిస్తున్నది. కానీ ఆ సంస్థ వేసిన పిటీషన్‌ను మాత్రం అమెజాన్, యాపిల్, గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి సంస్థలు వ్యతిరేకిస్తున్నాయి. హెచ్–1బీ వీసాలు ఉన్న జీవిత భాగస్వాముల్లో సుమారు లక్ష మందికి అమెరికా సర్కారు వర్క్ పర్మిట్లు జారీ చేసినట్లు తెలుస్తోంది.

మందుల ధరల పెంపుపై కేంద్ర ప్రభుత్వంపై మంత్రి హరీష్‌రావు ఫైర్

హైదరాబాద్ మార్చ్ 30 : మందుల ధరల పెంపుపై కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ మంత్రి హరీష్‌రావు ఫైర్ అయ్యారు. బీజేపీ పాలనలో అచ్చేదిన్ కాదు.. పేదలు సచ్చేదిన్ అని హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడే ఔషధాల ధరలు 12 శాతం పెంచడం దారుణమని, కేంద్రం నిర్ణయం సామాన్యులకు వైద్యాన్ని దూరం చేయడమేనని హరీష్‌రావు విమర్శించారు. మందుల ధరల పెరుగుదలతో సామాన్యులపై భారం పడిందని మంత్రి హరీష్‌రావు అన్నారు.ఇటీవల హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై మంత్రి హరీష్‌రావు సమీక్ష నిర్వహించారు. కరోనా పట్ల ఆందోళన వద్దని, అప్రమత్తంగా ఉండామని మంత్రి హరీష్‌రావు పిలుపునిచ్చారు. కొవిడ్ వ్యాక్సిన్ తీసుకోవడంలో నిర్లక్ష్యం చేయవద్దని హరీష్‌రావు తెలిపారు. అర్హులైనవారు వ్యాక్సిన్, ప్రికాషన్ డోసు తీసుకోవాలని, అన్ని పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీలలో వాక్సిన్ అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులకు మంత్రి ఆదేశాలు ఇచ్చారు. తెలంగాణకు మరిన్ని వ్యాక్సిన్ డోసులు సరఫరా కోసం కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి హరీష్‌రావు వెల్లడించారు.వైద్యం విషయంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. రాష్ట్రం ఏర్పడ్డ నాడు 850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే 2790కి పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఏర్పాటు చేసినవి మూడు కాలేజీలు.. ఆనాడు మూడు ఏర్పాటు చేస్తే, తాము ఒక్క ఏడాదిలో 8 మెడికల్ కాలేజీలు ప్రారంభించామని చెప్పారు. ఒక్క ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోనే 5 మెడికల్ కాలేజీలు వస్తాయని కలలో అయినా అనుకున్నారా.. ములుగు, సంగారెడ్డిలో తమ పార్టీ ఎమ్మెల్యే లేకున్నా మెడికల్ కాలేజీ ఇచ్చామన్నారు. కేంద్రం 157 మెడికల్ కాలేజీలు ఇస్తామని ఒక్కటి కూడా ఇవ్వలేదని... దీనిపై నాటి మంత్రులుగా ఉన్న ఈటల రాజేందర్, లక్ష్మారెడ్డి లేఖలు కూడా రాశారని మంత్రి గుర్తుచేశారు.

అంబర్ పేట్ వీర అభయాంజనేయ దేవాలయంలో ఘనంగా సీత రాముల కళ్యాణం

హైదరాబాద్, మార్చి 30:అంబర్ పేట్ లోని ప్రేమనగర్ వీర అభయాంజనేయ దేవాలయం లో సీత రాములా కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర బీసీ విద్యార్ధి విభాగం నాయకుడు రాజశేఖర్ గంగపుత్ర హాజరై ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీత రాములా అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని, దేవతల ఆశీసులతో ప్రజలంతా సుఖంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో పురోహితులు ఆచార్యాత్రేయ, నాయకులు లక్ష్మానాచార్యులు, నర్సింగ్, పవన్, వీరేశం, పావనకుమార్ తదితరులు పాల్గొన్నారు..

తెలంగాణ యాస డబ్బింగ్‌లో శిక్షణ పొంది సినిమా రంగంలో రాణించాలి : మామిడి హరికృష్ణ

హైదరాబాద్, మార్చి 30: తెలంగాణ రాష్ట్ర యువత డబ్బింగ్) రంగంలో శిక్షణ పొంది సినిమా రంగంలో రాణించాలని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో తెలంగాణ థియేటర్ అండ్ మీడియా రిపర్టరి సంస్థ నిర్వహిస్తున్న డబ్బింగ్ శిక్షణకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం రవీంద్రభారతిలోని భాషా సాంస్కృతిక శాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు.

నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో 45 రోజుల పాటు డబ్బింగ్ శిక్షణా కార్యక్రమం ఉంటుందని సంస్థ నిర్వహకుడు రమేశ్ కిషన్‌గౌడ్ తెలిపారు. ఈ శిక్షణలో డబ్బింగ్‌లో తర్ఫీదు పొంది డబ్బింగ్ కళాకారులుగా రాణించాలని సూచించారు. ఇప్పుడు సీజన్ –5 డబ్బింగ్ వాయిస్ యాక్టింగ్,వాయిస్ ఓవర్‌తో ముందుకు వచ్చామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఆసక్తి ఉన్న యువతి,యువకులు ఏప్రిల్ 10వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ 7396817623ను సంప్రదించాలన్నారు.

బూస్టర్ డోస్ తీసుకున్నారా - మరో కోవిడ్-19 వేవ్ వస్తోంది..!

202-21లో విశ్వ మానవాళి కోవిడ్-19 కల్లోలంతో అతలాకుతలం అయ్యింది. 2022లో కరోనా కారుమబ్బులు పలుచబడి, మానవాళి ఊపిరి పీల్చుకొని తమ సాధారణ జీవనవిధానాన్ని స్వాగతించారు. గత కొద్ది రోజులుగా మళ్లీ కరోనా కేసులు దేశవ్యాప్తంగా బయట పడడంతో సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘ వ్యాధులతో బాధ పడుతున్న వారు, పిల్లలు ఆందోళన చెందుతున్నారు. గత ఆదివారం రోజున దేశవ్యాప్తంగా 1,800 కొత్త కరోనా కేసులు నమోదు కావడం, గత వారం రోజుల్లో నమోదైన కేసుల కన్న ఒకే రోజు రెట్టింపు కావడం కొంత భయాందోళనలకు కారణం అవుతున్నది. భారత ప్రభుత్వం కరోనా కట్టడికి కావలసిన కఠిన చర్యలను తీసుకొంటూనే, దేశ ప్రజలకు (12 ఏండ్లు దాటిన పిల్లలతో సహా) టీకాలు అందుబాటులో ఉంచడం, పద్ధతి ప్రకారం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయ్యింది.

బూస్టర్ డోసులు తీసుకోవడంలో అలసత్వం:

ఇండియాలో మార్చి 4, 2023 వరకు 2.2 బిలియన్ డోసుల కరోనా టీకాలు వినియోగించారు. దేశవ్యాప్తంగా 1,371 టీకా కేంద్రాల ద్వారా ఈ టీకాలు ఇవ్వబడుతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 11,903 ఆక్టివ్ కేసులు ఉన్నాయి. 95 శాతం ప్రజలు ఒక్క డోసు టీకా తీసుకోవడం, 88 శాతం మందికి 2వ డోసు కూడా అందడం హర్షదాయకం. ముందు జాగ్రత్తగా తీసుకునే బూస్టర్ డోస్ టీకాలు 21 శాతం ప్రజలు మాత్రమే తీసుకోవడం కొంత భయానికి కారణం అవుతున్నది. దేశ ప్రజలు గతంలో తీసుకున్న 1వ/2వ డోసుల టీకాల ప్రభావం నేడు కొంత తగ్గిందని, నేడు తప్పక బూస్టర్ డోసు టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలని ప్రజలు తెలుసుకొని, సత్వరమే బూస్టర్ డోసు వేయించుకోవాలని సూచిస్తున్నారు. గత 63 వారాలుగా బూస్టర్ డోసు అందుబాటులో ఉన్నప్పటికీ నేటికి 21 శాతం మంది భారతీయులు మాత్రమే తీసుకోవడం గమనించారు. బూస్టర్ డోసు టీకా తీసుకోవడానికి ప్రజల్లో అంత ఆసక్తి కనిపించడం లేదు.

బూస్టర్ డోసుల్లో ముందున్న దేశాలు:

బూస్టర్ డోసు తీసుకోవడంలో బ్రెజిల్ (59 శాతం), బంగ్లాదేశ్ (39.4 శాతం), నేపాల్ (30 శాతం) లాంటి దేశాలు జాబితాలో భారత్ కన్న ముందుండగా దక్షిణ ఆఫ్రికా (7.2 శాతం), రష్యా (14.1 శాతం) లాంటి దేశాలు చివరన ఉన్నాయి. ప్రపంచ దేశాల్లో బూస్టర్ డోసుల్ని అమలు చేయడంలో భారత దేశం 14వ స్థానాన్ని ఆక్రమించింది. బూస్టర్ డోసులు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రజలు తీసుకోవడానికి ముందుకు రావడం లేదు. కరోనా వారియర్స్‌గా కొనయాడిన వైద్య ఆరోగ్య సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, పోలీసు యంత్రాంగాలకు సత్వరమే బూస్టర్ డోసులను అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. వీరిలో ఇప్పటికే 90 శాతం వరకు బూస్టర్ డోసులను పొందారని తెలుస్తున్నది. హెల్త్‌కేర్ వర్కర్లలో 97 శాతం మంది అర్హత కలిగి ఉన్నప్పటికీ 70 శాతం మాత్రమే బూస్టర్ డోసు టీకా తీసుకున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. ఫ్రంట్‌లైన్ వర్కర్లలో 96 శాతం బూస్టర్ డోసు అర్హత కలిగి ఉండగా 78 శాతం టీకాలు తీసుకున్నారు. 60 ఏండ్లు దాటిన వృద్ధుల్లో 39 శాతం మాత్రమే బూస్టర్ డోస్‌లను తీసుకున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత కరోనా కేసులను తప్పించుకుంటూ, సంపూర్ణ ఆరోగ్యాలతో జీవితాలను గడపడానికి ప్రతి ఒక్కరు వెంటనే ముందు జాగ్రత్తగా బూస్టర్ డోసులు తీసుకుందాం, చేతులు కాలక ముందే ఆకులు సిద్ధం చేసుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

నేను కోట్లు పెట్టి రాజకీయం చేయలేను

- రాజకీయాలు అంటే డబ్బుతో కూడుకున్న పని
-రాజకీయాలు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను
-మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి

అమరావతి మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);క్రాస్ ఓటింగ్ చేశారని నిర్ధారణకు వచ్చిన 24 గంటల్లోనే వైఎస్సీపీ వేటు వేయగా.. రోజుల వ్యవధిలోనే తన రాజకీయ భవిష్యత్తుపై సంచలన నిర్ణయం తీసుకున్నారు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి. 'ప్రస్తుత రాజకీయాలు అంటే నాకు విరక్తి కలుగుతోంది. అసలు రాజకీయాలు చేయడం అనవసరం అని నాకు అనిపిస్తోంది. రాజకీయాలు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. రాజకీయాల నుంచి నేను నిష్క్రమిస్తున్నాను. నేను కోట్లు పెట్టి రాజకీయం చేయలేను. రాజకీయాలు అంటే డబ్బుతో కూడుకున్న పని. వచ్చే ఎన్నికల్లో నాకు టికెట్ ఇవ్వలేమని అధిష్ఠానం కూడా చెప్పేసింది. ఇప్పటికే ఓ వ్యక్తి దగ్గర కొన్ని హామీలతో నేను డబ్బులు తీసుకున్నాను. ఇంకా అప్పులు చేసి మరీ రాజకీయాలు చేయడం అంటే నా వల్ల కానే కాదు. అందుకే రాజకీయంగా ఈ నిర్ణయం తీసుకున్నాను మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు.

చెప్పాల్సిందంతా చెప్పేసిన మేకపాటి చివర్లో చిన్న ట్విస్ట్ ఇచ్చారు. తాను డబ్బులు పెట్టలేను కాబట్టి.. ఎవరైనా వ్యక్తిగానీ, పార్టీగానీ డబ్బు లిచ్చి పోటీ చేయమంటే మాత్రం కచ్చితంగా చేస్తానని చెప్పుకొచ్చారు. వాస్తవానికి ఇప్పటికే రెండుసార్లు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి హార్ట్ సర్జరీ జరిగింది. ఆయనకు ఆరోగ్యం కూడా పెద్దగా సహకరించట్లేదని అను చరులు చాలా రోజులుగా చెబుతు న్నారు. అయితే.. మేకపాటి తీసుకున్న అనూహ్య నిర్ణయంతో అభిమానులు, అనుచరులు ఆందోళన చెందుతున్నారు. తామంతా ఎవరితో కలిసి అడుగులే యాలి..? ఏ పార్టీకి మద్దతివ్వాలి..? తమను ఏ పార్టీ ఆదరిస్తుంది..? అని అనుచరులు, ద్వితియశ్రేణి నేతలు ఆలో చనలో పడ్డారు. ప్రస్తుతానికి ఓకే.. రానున్న రోజుల్లో ఈయనకు ఏదైనా రాజకీయ పార్టీ హామీ ఇస్తుందో.. లేకుంటే ఈయనే రాజకీయంగా మళ్లీ నిర్ణయం మార్చుకుంటారేమో చూడాల్సిందే.. ఏం జరుగుతుందో వేచి చూద్దాం.

బీజేపీని ఎదుర్కోలేక రాజ్యాంగ సంస్థలపై దాడులు

-ప్రతిపక్షాలకు చురకలంటించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ మార్చ్ 30(ఎక్స్ ప్రెస్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపక్షాలకు చురకలంటించారు. భారత్‌లో పటిష్టమైన రాజ్యాంగ వ్యవస్థలున్నాయని, బీజేపీని ఎదుర్కోలేక రాజ్యాంగ సంస్థలపై దాడులు చేస్తున్నారని ప్రధాని విమర్శించారు.ఏడు దశాబ్దాల్లో తొలిసారిగా ఎన్నడూ లేనంతగా అవినీతిపై పోరాడుతుంటే కొందరికి (ప్రతిపక్షాలకు) కోపం వస్తోందన్నారు. అందుకే వారు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ప్రధాని చెప్పారు. న్యూఢిల్లీలో బీజేపీ(కేంద్ర కార్యాలయం కొత్త భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కఠినంగా వ్యవహరిస్తోన్న రాజ్యాంగ సంస్థలను ప్రశ్నిస్తూ కోర్టులకు వెళ్తున్నారని మోదీ ఎద్దేవా చేశారు. కొన్ని పార్టీలైతే (ప్రతిపక్షాలు) అవినీతిని సంరక్షించాలంటూ ఉద్యమం కూడా ప్రారంభించాయని సెటైర్ వేశారు. అవినీతిపరులంతా ఒకే వేదికపైకి వచ్చారని మోదీ చురకలంటించారు. అవినీతిపరులపై చర్యలతో దేశ ప్రజలు సంతోషంగా ఉన్నారని మోదీ చెప్పారు. తాను ఎక్కడికి వెళ్లినా అవినీతిపరులపై చర్యలు కొనసాగించాలని చెబుతున్నారని మోదీ గుర్తు చేశారు. కొందరైతే కాంగ్రెస్ హయాంలో బ్యాంకులను లూటీ చేశారని మోదీ ఆరోపించారు. బ్యాంకులు లూటీ చేసి వెళ్లిన వారి ఆస్తుల్లోంచి 20 వేల కోట్లు జప్తు చేసినట్లు మోదీ చెప్పారు.ఒకప్పుడు రెండు లోక్‌సభ సీట్లు కలిగి ఉన్న భారతీయ జనతా పార్టీ నేడు 303 స్థానాలు దక్కించుకుందని మోదీ చెప్పారు. తూర్పు నుంచి పశ్చిమం వరకూ, ఉత్తరం నుంచి దక్షిణం వరకూ బీజేపీ విస్తరించిందన్నారు. బీజేపీ టీవీలు, పేపర్లు, ట్విటర్, యూ ట్యూబ్ ఛానెళ్ల ద్వారా పుట్టుకొచ్చింది కాదని, కార్యకర్తల కృషి వల్లే అభివృద్ధి చెందిందని చెప్పారు.

సరికొత్త ఆర్థిక నేరాలపై ఫోకస్: డీజీపీ అంజనీ కుమార్

హైదరాబాద్ మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్ : క్రిప్టోగ్రఫీ క్రిప్టో కరెన్సీబ్లాక్ చైన్పేరుతొ వస్తున్న సరికొత్త ఆర్థిక నేరాలపై అప్రమత్తతతో ఉండాలని డీజీపీ అంజనీ కుమార్పోలీస్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని పోలీసు కమిషనట్లు, ఎస్పీలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో వరుసగా 11వ సారి మొత్తం నేరాల నమోదు అనుమతించదగిన పరిమితి కంటే తక్కువగా ఉండడం, దర్యాప్తులో ఉన్న పోక్సో కేసులను 99% తగ్గించినందుకు తెలంగాణ పోలీసులను డీజీపీ అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న 74ఆర్ఆర్‌కి చెందిన తెలంగాణ కేడర్‌కు చెందిన ఐదుగురు ఐపీఎస్ అధికారులను పోలీస్ అధికారులకు పరిచయం చేశారు. క్రిప్టోగ్రఫీక్రిప్టో కరెన్సీవంటి అభివృద్ధి చెందుతున్నబ్లాక్ చైన్టెక్నాలజీ సాంకేతికతలపై సైబర్ నిపుణుడు రామ్ ప్రసాద్‌తో అవగాహన కార్యక్రమాన్ని ఈ సందర్భంగా నిర్వహించారు. సైబర్ రంగంలో ఇటీవల క్రిప్టో కరెన్సీ, బ్లాక్ చైన్, క్రిప్టోగ్రఫీ లపేరుతో నమోదయ్యే సరికొత్త నేరాలు సవాలుగా మారే అవకాశం ఉందని అంజనీ కుమార్ అన్నారు. ఈ నేరాలు జరిగే తీరుపై పూర్తి అవగాహనతోపాటు, వీటిపై కేసులు నమోదు చేయడం తదితర అంశాలపై సైబర్ రంగ నిపుణులు రామ్ ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సైబర్ నేరాలపై 1930 నెంబర్ కు కాల్ చేయడంతోపాటు సంబంధిత వెబ్ సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలనే అంశంపై ప్రజలను చైతన్య పర్చాలని డీజీపీ పోలీస్ అధికారులకు సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా సెల్ ఫోన్‌ల చోరీ కేసులు అధికమయ్యాయని, ఈ చోరీ అయిన సెల్ ఫోన్ లను గుర్తించేందుకు గాను సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సి.ఈ.ఐ.ఆర్) అనే విధానాన్ని ప్రత్యేకంగా ప్రవేశ పెడుతున్నట్టు డీజీపీ వెల్లడించారు. చోరీ అయిన మొబైల్ ఫోన్ నెంబర్లు, ఆయా ఫోన్ల ఐ.ఎం.ఈ.ఐ నెంబర్లు ఈ రిజిస్టర్ లో నమోదు చేసి రాష్ట్రంలో ఎక్కడవున్నా ఆయా ఫోన్ లను వెంటనే బ్లాక్ చేయడంతోపాటు వాటిని గుర్తించేందుకు సులువుగా ఉంటుందని అన్నారు. ఇందుకు గాను ప్రతీ పోలీస్ స్టేషన్లో ఒక పోలీస్ ఆఫీసర్ ను నోడల్ అధికారిగా నియమిస్తామని తెలిపారు. మరో పది రోజుల్లోగా ఈ విధానాన్ని ప్రవేశ పెడుతామని తెలిపారు. ప్రతీ ఎస్.హెచ్.ఓ విధిగా ప్రతి నెలలో నాలుగు సార్లు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో పాల్గొనాలని డీజీపీ మరోసారి స్పష్టంచేసారు. ఈ విధానం సంక్షోభ సమయంలో తోడ్పడుతుందని అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా జరిగే శోభాయాత్రల మార్గాలని మున్సిపల్, రోడ్లుభవనాలు తదితర శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల వారీగా అమలు చేస్తున్న ఫంక్షనల్ వర్టికల్స్ పై సమీక్షిస్తూ, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపే కానిస్టేబుల్ అధికారులను గుర్తించి తగు రివార్డులు అందించాలని తెలిపారు. డీజీపీ కార్యాలయంతో పాటు తమ కార్యాలయాలకుఅందే పిటిషన్లపై తగు చర్యలు చేపట్టాలని కోరారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న కేసుల దర్యాప్తు పూర్తి చేసి నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

బహిరంగ క్షమాపణ చెప్పకపోతే వంద కోట్ల రూపాయలకు పరువు నష్టం దావా

-బండి , రేవంత్ లకు మంత్రి కేటిఆర్ లీగల్ నోటీసులు

హైదరాబాద్ మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్ కేసులో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌కిట పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికితెలంగాణ ఐటీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావులీగల్ నోటీసులు పంపారు. ఇద్దరూ బహిరంగ క్షమాపణ చెప్పకపోతే వంద కోట్ల రూపాయలకు పరువు నష్టం దావా వేస్తున్నట్లు ప్రకటించారు. టీఎస్‌పీఎస్సీ వ్యవహారంలో రాజకీయ దురుద్దేశంతోనే తన పేరును అనవసరంగా లాగుతున్నారని వీరిద్దరికి తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీసులను పంపించారు. సుదీర్ఘ కాలం పాటు ప్రజా జీవితంలో ఉన్న తన పరువుకు భంగం కలిగించాలన్న దురుద్దేశంతోనే బండి సంజయ్, రేవంత్ రెడ్డి పదేపదే అబద్దాలను మాట్లాడుతున్నారని కేటీఆర్ చెప్పారు. కేవలం ప్రజాప్రతినిధిగా ఉన్నంత మాత్రాన ఎదుటి వారి పైన అసత్య ప్రచారం చేసే హక్కు వీరికి లేదన్నారు. ఇండియన్ పీనల్ కోడ్లోని 499, 500 నిబంధనల ప్రకారం పరువు నష్టం దావా నోటీసులు పంపించారు. ఎలాంటి ఆధారాలు లేని సత్య దూరమైన ఆరోపణలను మానుకోవాలని, ఇప్పటికే చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని నోటీసులో డిమాండ్ చేశారు. వారం రోజులలోగా తమ వ్యాఖ్యలను వెనకకు తీసుకొని క్షమాపణ చెప్పకుంటే 100 కోట్ల రూపాయల పరువు నష్టం దావాను ఎదుర్కోవాల్సి వస్తుందని కేటీఆర్ తన నోటీసులో పేర్కొన్నారు.మరోవైపు టీఎస్‌పీఎస్సీపేపర్ లీక్ కేసులోటెక్నికల్ సర్వీస్ నుంచి టీఎన్‌పీఎస్సీకి డిప్యుటేషన్‌పై వచ్చిన రాజశేఖర్ రెడ్డినిసిస్టమ్ అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్‌ను మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలానికి చెందిన ఉపాధ్యాయురాలు రేణుకను ఇతర నిందితులను సిట్ అధికారులు విచారణ జరుపుతున్నారు.

అక్టోబర్ 1 వ తేదీన శంకర్ లక్ష్మి డైరీ నుండి క్రెడెన్షియల్స్ ప్రవీణ్ కొట్టేసినట్లు సిట్ గుర్తించింది. ఏఈ, గ్రూప్ 1, టౌన్ ప్లానింగ్ పరీక్షల ప్రశ్నాపత్రాలు ప్రవీణ్, రాజశేఖర్ అక్టోబర్‌లోనే కొట్టేసి రేణుక, డాక్యానాయక్ ద్వారా మార్కెట్‌లో విక్రయించినట్టు సిట్ అదికారులు గుర్తించారు. డాక్యానాయక్ నుంచి ప్రశ్నాపత్రాలు కొనుగోలు చేసిన తిరుపతయ్య ప్రస్తుతం సిట్ అదుపులో ఉన్నాడు. అతన్ని విచారించిన అధికారులకు మరో రెండు కొత్త పేర్లు తెలిసాయి. ఆ ఇద్దరూ సెల్ ఫోన్‌లు స్విచ్చాఫ్ చేసి పరారీలో ఉన్నట్టు సిట్ గుర్తించింది. త్వరలోనే వారిద్దరిని కూడా అదుపులోకి తీసుకునేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి.

హ్యాట్రిక్ కోసం మునుగోడు ఫార్ములాని ఫాలో అవుతున్న కెసిఆర్ ?

-ఆత్మీయ సమ్మేళనాలను ఏప్రిల్ 29 నాటికి పూర్తి కావాలని ఆదేశం

హైదరాబాద్ మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హ్యాట్రిక్ కొట్టాలనే పట్టుదలతో ఉన్న గులాబీబాస్ అందుకోసం మునుగోడు ఫార్ములాని ఫాలో అవుతున్నారా? అక్కడ ఆత్మీయ సమ్మేళనాల ప్లాన్ వర్కౌట్ కావడంతో.. అదే వ్యూహాన్ని కంటిన్యూ చేయాలని డిసైడ్ అయ్యారా? ఆత్మీయ సమ్మేళనాలతో అసంతృప్తి వాదులను ఏకతాటిపైకి తెస్తారా? ఆ సమ్మేళనాలతో గ్రూప్ రాజకీయాలకు చెక్ పడుతుందా? అనేది చర్చనీయంశమైంది.

కేసీఆర్ పార్టీని ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటి నుంచే ప్రజల్లో ఉండేలా కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలను జరపాలని.. ఏప్రిల్ 29 నాటికి ఆ సమ్మేళనాలు పూర్తి కావాలని నేతలను ఆదేశించారు.

ఆత్మీయ సమ్మేళనాలను సమన్వయం చేసేందుకు జిల్లాల వారీగా ఇంచార్జిలను కూడా నియమించారు. ఈ సందర్భంగా కేసీఆర్.. పార్టీ శ్రేణులకు ఓ సందేశాన్ని పంపారు. ఆ సందేశాన్ని పార్టీ ముఖ్యనేతలు కార్యకర్తలకు చదివి వినిపించాలని సూచించారు.

ఏప్రిల్ 25న నియోజకవర్గ స్థాయిలో పార్టీ ప్రతినిధుల సమావేశం

పట్టణాల్లో నాలుగైదు వార్డులు లేదా డివిజన్లు కలిపి ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఏప్రిల్ 20 నాటికి మండలాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలను పూర్తి చేసుకుంటే.. 25వ తేదీన నియోజకవర్గ స్థాయిలో పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించనున్నారు. నియోజకవర్గంలో జరిగే పార్టీ ప్రతినిధుల సమావేశంలో 1000 నుంచి 1500 మందితో సమావేశాలు ఉండే విధంగా ప్లాన్ చేశారు. ఇక.. ఏప్రిల్ 27న పార్టీ ప్లీనరీ సమావేశం జరగనుంది. ఈ ప్లీనరీ సమావేశానికి పార్టీ ఆహ్వానించిన ప్రతినిధులు హాజరవుతారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 27న రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి వార్డులో, ప్రతి గ్రామంలో జెండా పండుగ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించబోతుంది. ఇప్పటికే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాల నిర్వహణపై వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి పర్యవేక్షిస్తున్నారు. ఆత్మీయ సమ్మేళనాల సక్సెస్ కోసం ఎప్పటికప్పుడు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు.

గ్రూప్ రాజకీయాలకు చెక్కు మునుగోడు ఫార్ములాని ఫాలో

మునుగోడు ఉప ఎన్నికల సమయంలో అధికార బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించింది. సామాజిక వర్గాల వారీగా సమ్మేళనాలను ఏర్పాటు చేశారు. ఈ ఉప ఎన్నికల్లో గెలుపునకు ఆత్మీయ సమ్మేళనాల ఫార్ములానే కలసి వచ్చిందని బీఆర్ఎస్ అధిష్ఠానం భావిస్తోంది. ఆ తర్వాత ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ సక్సెస్ కావడం కోసం ఆత్మీయ సమ్మేళనాల ఫార్ములాను ఎంచుకుంది.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రాష్ట్ర మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించారు. దీంతో సభ సక్సెస్ కావడంతో పాటుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బీఆర్ఎస్ అసంతృప్త నేతలు ఏక తాటిపైకి వచ్చారని అధిష్ఠానం గుర్తించింది. దీంతో బిఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు వచ్చే ఎన్నికల్లో యాక్టివ్‌గా పని చేయాలంటే ఆత్మీయ సమ్మేళనాలను కొనసాగించాలని గులాబీ దళం డిసైడ్ అయింది. ఈ ఆత్మీయ సమ్మేళనాలతో నియోజకవర్గ స్థాయిలో గ్రూప్ రాజకీయాలకు చెక్ పెట్టవచ్చని అధిష్ఠానం ఆలోచనగా తెలుస్తోంది.

పార్టీ నేతల మధ్య బయటపడ్డ విబేధాలు

ఇప్పటికే రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు పాదయాత్రలు, ఇతర కార్యక్రమాలతో ప్రజల్లో ఉండగా.. వారికి ధీటుగా ఆత్మీయ సమ్మేళనాలతో ప్రజల్లో ఉండే విధంగా బీఆర్ఎస్ పార్టీ నయా ఫార్ములను అమలు చేస్తోంది. ఆ నయా ఫార్ములాను ఇప్పటికే పలు జిల్లాల్లో నిర్వహించింది. అయితే హైదరాబాద్, కరీంనగర్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాలలో పార్టీ నేతల మధ్య విబేధాలు బయట పడ్డాయి. ఉద్యమకారులకు అన్యాయం జరుగుతోందని పలువురు.. మంత్రుల ముందే నిరసన గళం విప్పారు. దాంతో కాసేపు గందరగోళం ఏర్పడింది. నేతలు, క్యాడర్‌ను ఏకతాటి మీదకు తెచ్చేందుకు ఏర్పాటు చేస్తున్న సమ్మేళనాలు నిరసనలకు వేదిక అవుతుండటం కారు పార్టీని కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో మరి బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాల ఫార్ములా వచ్చే ఎన్నికల్లో ఏ మేరకు కలిసివస్తుందో వేచి చూడాలి.

అంగన్‌వాడీ సేవలు, ఆర్.ఎం.కె. ల గోధుమ ఆధారిత పోషకాహార కార్యక్రమం (డబ్ల్యూ.బి.ఎన్.పి)

న్యూఢిల్లీ, మార్చి 30:రాష్ట్రీయ మహిళా కోష్ (ఆర్.ఎం.కె) స్థాపించబడిన సమయంలో, ఇది ఒక మధ్య వర్తిత్వ సంస్థ (ఐ.ఎం.ఓ) ద్వారా పేద మహిళలకు రాయితీతో కూడిన సూక్ష్మ-ఆర్థిక రుణాలు పంపిణీ చేసే ప్రాంతాల్లో పనిచేస్తున్న ఒక ప్రముఖ ప్రభుత్వ సంస్థ. అయితే, కొంత కాలంగా, ప్రధాన మంత్రి ముద్రా యోజన, స్టాండ్-అప్ ఇండియా తో పాటు, డి.ఏ.వై-ఎన్.ఆర్.ఎల్.ఎం. (దీనదయాళ్ అంత్యోదయ యోజన-జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్) కింద మహిళా-ఎస్.హెచ్.జి. ఉద్యమం వంటి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు గణనీయమైన ప్రత్యామ్నాయ ఋణ సదుపాయం కల్పించే యంత్రాంగాలు అందుబాటులోకి రావడంతో, ఆర్.ఎం.కె. దాని ఔచిత్యాన్ని కోల్పోయింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన వ్యయ నిర్వహణ కమిషన్ సిఫార్సులతో పాటు, ఆర్థిక వ్యవహారాల శాఖ ప్రధాన ఆర్థిక సలహాదారు రూపొందించిన ప్రభుత్వ సంస్థల హేతుబద్ధీకరణ నివేదికకు అనుగుణంగా, సామర్థ్యాన్ని మెరుగుపరచి, అందుబాటులో ఉన్న వనరులను గరిష్టంగా ఉపయోగించుకోడానికి వీలుగా ప్రభుత్వం ఆర్.ఎం.కె. ని మూసివేయాలని నిర్ణయించింది.

75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గౌరవనీయులైన ప్రధానమంత్రి చేసిన ప్రసంగానికి అనుగుణంగా, 2024 నాటికి ప్రతి ప్రభుత్వ పథకం ద్వారా బలవర్ధకమైన బియ్యాన్ని అందించాలి. తదనుగుణంగా, 2021-22 ఆర్థిక సంవత్సరం 2వ త్రైమాసికంలో 21 రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలకు బలవర్ధకమైన బియ్యాన్ని (ఫోర్టిఫైడ్ రైస్) కేటాయించారు. అదేవిధంగా, ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి-12 వంటి సూక్ష్మ పోషకాల లోపం వల్ల ఉత్పన్నమయ్యే పోషకాహార లోపం, రక్తహీనతతో పోరాడుతున్న స్త్రీలు, పిల్లలకు సహాయపడుతున్న అన్ని రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలకు 3వ త్రైమాసికం నుంచి సాధారణ బియ్యానికి బదులుగా ఫోర్టిఫైడ్ బియ్యం మాత్రమే కేటాయించడం జరిగింది. అంగన్‌వాడీ సేవల గోధుమ ఆధారిత పోషకాహార కార్యక్రమం (డబ్ల్యూ.బి.ఎన్.పి) కింద, ఈ మంత్రిత్వ శాఖ ఇప్పటి వరకు 2021-22 ఆర్థిక సంవత్సరంలో 7,31,962 మెట్రిక్ టన్నుల బలవర్ధక బియ్యాన్ని, అదేవిధంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 12,26,115 మెట్రిక్ టన్నుల బలవర్ధక బియ్యాన్ని అన్ని రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలకు కేటాయించింది.

డబ్ల్యూ.బి.ఎన్.పి. కింద, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులతో పాటు 6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు అంగన్‌వాడీలలో వేడిగా వండిన భోజనం (హెచ్.సి.ఎం), టేక్ హోమ్ రేషన్ (టి.హెచ్.ఆర్) తయారీకి మిల్లెట్ల సరఫరాపై కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. మిల్లెట్స్ (చిరుధాన్యాలు) చాలా పుష్టికరమైనవి, అధిక పోషక పదార్థాలను కలిగి ఉంటాయి. వీటిలో ఉండే ప్రోటీన్, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్, డైటరీ ఫైబర్, బి-విటమిన్లు, కాల్షియం, ఐరన్, జింక్, ఫోలిక్ యాసిడ్ వంటి ఖనిజాలతో పాటు ఇతర సూక్ష్మ-పోషకాలు రక్తహీనతను, స్త్రీలు, పిల్లల్లో సాధారణంగా కలిగే ఇతర సూక్ష్మ పోషక లోపాలను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. మిషన్ సక్షం అంగన్‌వాడీ, పోషణ్ 2.0 మార్గదర్శకాల ప్రకారం, ఈ మిల్లెట్స్ (చిరుధాన్యాలు) ను కనీసం వారానికి ఒక సారి తప్పనిసరిగా సరఫరా చేయాలి, రుచికరమైన రూపంలో టి.హెచ్.ఆర్., మరియు హెచ్.సి.ఎం. లలో కలపాలి. హర్యానా రాష్ట్ర ప్రభుత్వానికి 2022-23 ఆర్థిక సంవత్సరంలో, 1694.3 మెట్రిక్ టన్నుల బజ్రా కేటాయించడం జరిగింది.

మంత్రిత్వ శాఖ 2021 జనవరి, 13వ తేదీన క్రమబద్ధీకరించిన మార్గదర్శకాలను జారీ చేసింది. రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలు అనుబంధ పౌష్టికాహార నాణ్యత, ఆహార భద్రత, పోషకాల కూర్పుకు సంబంధించిన నిబంధనలను సూచిస్తూ, ఆహార భద్రత, ప్రమాణాల చట్టం, 2006 కింద నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని ఆ మార్గదర్శకాల్లో సూచించింది. అదేవిధంగా, మిషన్ సక్షం అంగన్‌వాడీ, పోషణ్ 2.0 కోసం పథకం మార్గదర్శకాల కింద, భారత ఆహార భద్రత, ప్రమాణాల సాధికార సంస్థ (ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ) యాజమాన్యంలోని లేదా అధీకృత ప్రయోగశాలల ద్వారా నాణ్యత పరీక్షలు జరిగేలా చూడాలని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంత పాలనా యంత్రాంగాలు ఆహార నాణ్యతా ప్రమాణాలు, పరీక్షలకు కట్టుబడి ఉండటం కోసం ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ. యాజమాన్య

"మిషన్ మోడ్‌లో పర్యాటక రంగం" ప్రచారం అభివృద్ధి కోసం పర్యాటక మంత్రిత్వ శాఖ రెండు రోజుల చింతన్ శివిర్

న్యూఢిల్లీ, మార్చి 30:మిషన్ మోడ్ లో పర్యాటక రంగం ను ప్రోత్సహించడానికి ఉద్దేశపూర్వకంగా, ఆలోచనాత్మకంగా మరియు వ్యూహాలను రూపొందించడానికి, పర్యాటక మంత్రిత్వ శాఖ మార్చి 28 మరియు మార్చి 29 తేదీలలో న్యూఢిల్లీలో రెండు రోజుల చింతన్ శివిర్‌ను నిర్వహించింది, ఇందులో అన్ని రాష్ట్రాలు, పరిశ్రమల సంఘాలు మరియు పరిశ్రమల నాయకులు పాల్గొన్నారు.

మొదటి రోజు చర్చల ఎజెండాను పర్యాటక, సాంస్కృతిక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి మార్గనిర్దేశం చేశారు. సామాజిక-ఆర్థిక అభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు మరియు దేశం స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి పర్యాటకాన్ని ఒక వాహనంగా ఉపయోగించుకోవాలనే ప్రభుత్వ దృక్పథాన్ని ఆయన వివరించారు. 2047లో భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలను జరుపుకుంటున్నప్పుడు, భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యధిక దర్శనీయ గమ్య స్థానం గా మార్చేందుకు వచ్చే 25 సంవత్సరాల పాటు దాని దిశ దశ ను మార్గనిర్దేశం చేస్తూ, భారతదేశ పర్యాటక భవిష్యత్తు కోసం భాగస్వామ్య దార్శనికతను ఆవిష్కరించడానికి ఇది అత్యంత సరైన తరుణమని ఆయన పేర్కొన్నారు. మిషన్ మోడ్‌లో పర్యాటకాన్ని అభివృద్ధి చేయడంలో రాష్ట్రాల క్రియాశీల భాగస్వామ్యం, ప్రభుత్వ కార్యక్రమాల కలయిక మరియు ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యాలు అనే మూడు కీలక స్తంభాలని ఆయన అన్నారు . రాష్ట్రాలు తమ పర్యాటక సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో మార్గదర్శకాలను అందించడానికి జాతీయ వ్యూహాలు మరియు నమూనాలను అభివృద్ధి చేయడం ఒక ప్రధాన దశ అని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ పర్యాటక రంగం, అడ్వెంచర్ పర్యాటక రంగం, మైస్ పర్యాటక రంగం, హరిత పర్యాటక రంగం, వైద్య పర్యాటక రంగం, సుస్థిర పర్యాటక రంగం వంటి వివిధ పర్యాటక రంగాల అభివృద్ధి కోసం మంత్రిత్వ శాఖ ఇటీవల జాతీయ వ్యూహాలను రూపొందించింది.

భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అరవింద్ సింగ్ మాట్లాడుతూ, 02 రోజుల చింతన్ శివిర్ ఫలవంతమైన పరస్పర చర్యలను నిర్వహించడానికి మరియు దేశవ్యాప్తంగా అనుసరించిన మంచి పద్ధతులను పంచుకోవడానికి మరియు సాంకేతిక పరిష్కారాలతో కూడిన ప్రత్యేకమైన ఆలోచనలను పంచుకోవడానికి పర్యాటక రంగం లో సుస్థిరత మరియు పర్యాటక రంగం ప్రయోజనాలను కింద గ్రామీణ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో బాధ్యతాయుతమైన పర్యాటన లకు ఒక వేదికను అందజేస్తుందని చెప్పారు.

మొదటి రోజు చర్చల ఎజెండా ఇన్‌క్రెడిబుల్ ఇండియాఏ100పై 6 సెషన్‌లుగా విభజించబడింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలు మరియు పరిశ్రమల భాగస్వామ్య దృష్టి, విధాన ప్రమాణాలు మరియు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పెట్టుబడి పెట్టగల ప్రాజెక్ట్‌లు మరియు పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం, ''ప్రపంచ ఉత్తమ ప్రమాణాలు మరియు యూ ఎన్ డబ్ల్యూ టి ఓ ద్వారా టూరిజం పెట్టుబడుల కోసం సామర్థ్య నిర్మాణం '', మైస్ పర్యాటక రంగం, వివాహ పర్యాటక రంగం, ఆవిష్కరణలు మరియు డిజిటలైజేషన్ మరియు పర్యాటక రంగంలో స్టార్టప్‌లను అభివృద్ధి చేయడం పై చర్చలు జరిగాయి. ఫెయిత్, ఇండియా కన్వెన్షన్ ప్రమోషన్ బ్యూరో (ఎఐఖః) అలాగే వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ (జఔఝీూ) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వంటి అంతర్జాతీయ సంస్థల నుండి పలువురు ముఖ్య వక్తలు పరిశ్రమ లబ్ధిదారుల నుండి ప్రతినిధులు ప్రసంగించారు. యూ ఎన్ డబ్ల్యూ టి ఓ సంస్థాగత, ఆకర్షణీయత మరియు ప్రచారం అభివృద్ధి వ్యూహం పై యూ ఎన్ డబ్ల్యూ టి ఓ ఫ్రేమ్‌వర్క్ ద్వారా పర్యాటక పెట్టుబడి వ్యూహం (ఏమా) అభివృద్ధిని చర్చించింది. ఇది స్థానిక వ్యాపార వాతావరణం, అనుకూలత, సాధ్యత, పర్యాటక పరిశ్రమలో వృద్ధి మరియు ఫైనాన్సింగ్ ఎంపికల అందుబాటు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకునే సమగ్ర పెట్టుబడి వ్యూహాన్ని అభివృద్ధి చేయడానికి నిర్మాణాత్మక విధానాన్ని అందిస్తుంది.

రాజస్థాన్ రాష్ట్రం పర్యాటక రంగం మరియు ఆతిథ్య రంగానికి పరిశ్రమ హోదాను మంజూరు చేయడంతో పాటు పరిశ్రమకు ఇచ్చిన ప్రయోజనాలపై సమగ్ర ప్రదర్శనను అందించింది.

మహారాష్ట్ర మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకం మరియు ఆతిథ్య రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు పెట్టుబడి పెట్టదగిన ప్రాజెక్టులను ప్రదర్శించింది. కేంద్రపాలిత ప్రాంతం లక్షద్వీప్ దీవులు కూడా ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం యొక్క విజయవంతమైన కేస్ స్టడీలను పంచుకుంది. మైస్ పర్యాటక రంగం మరియు వివాహ పర్యాటక రంగం యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, దేశంలో మైస్ పర్యాటక రంగం మరియు వివాహ పర్యాటక రంగం అభివృద్ధి కోసం వివిధ విధానాలు, చొరవలు మరియు వ్యూహాలపై చర్చించడానికి రెండు సముచిత విభాగాలపై ప్రత్యేక సెషన్ కేటాయించబడింది. మైస్ పర్యాటక రంగం కాలానుగుణతను అధిగమించి గమ్యస్థానానికి అధిక ఆదాయాన్ని మరియు ఏడాది పొడవునా వ్యాపారాన్ని తెస్తుంది. అదే సమయంలో, ఒక ప్రాంతం మైస్ పర్యాటక రంగ గమ్యస్థానంగా విజయవంతం కావడానికి ముందు మైస్ పర్యాటక రంగంకి స్వంత పర్యావరణ వ్యవస్థ అవసరం. భారతదేశంలో వివాహ గమ్యస్థానాలు కూడా వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగం.

ప్రత్యేక హైదరాబాద్ కన్వెన్షన్ విజిటర్స్ బ్యూరో ద్వారా తెలంగాణ రాష్ట్రంలో మైస్ పర్యాటక రంగం అభివృద్ధి మరియు ప్రచారం ఎలా జరుగుతుందో తెలంగాణ రాష్ట్రం ప్రదర్శించింది. ఈ సందర్భంగా, స్వదేశ్ దర్శన్ పథకం కింద ఆరు ప్రధాన విభాగాలలో రాష్ట్రాలు అనుసరించిన ఉత్తమ పద్ధతులను గుర్తించి పర్యాటక మంత్రిత్వ శాఖ వారిని సత్కరించింది. రాష్ట్రాలు చురుకైన భాగస్వామ్యంతో మరియు ప్రభుత్వ పథకాలు మరియు పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో టూరిజం రంగం అభివృద్ధిని మిషన్ మోడ్‌లో ప్రోత్సహించాలని ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది.

భారతదేశం యొక్క జీ 20 ప్రెసిడెన్సీ యొక్క చొరవగా, పర్యాటక మంత్రిత్వ శాఖ 1వ ప్రపంచ పర్యాటక రంగం పెట్టుబడిదారుల సదస్సును మే 17-19, 2023న నిర్వహిస్తోంది. చింతన్ శివిర్ 1వ ప్రపంచ పర్యాటక రంగం పెట్టుబడిదారుల సదస్సు ను విజయవంతంగా నిర్వహించేందుకు వ్యూహాలు మరియు సన్నాహాల గురించి చర్చించడానికి కూడా అవకాశం కల్పిస్తుంది

బొలెరోను ఢీకొట్టిన దురంతో ఎక్స్‌ప్రెస్.. ఇంజన్ దెబ్బతిని నిలిచిపోయిన రైలు..

న్యూఢిల్లీ, మార్చి 30:దురంతో ఎక్స్‌ప్రెస్ బొలెరో వాహనాన్ని ఢీకొట్టిన ఘటన ఏలూరు జిల్లా భీమడోలు వద్ద తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బొలెరో వాహనం పూర్తిగా ధ్వంసం కాగా.. రైలు ఇంజిన్ దెబ్బతింది. దీంతో దాదాపు ఐదు గంటలుగా రైలు ట్రాక్‌పైనే నిలిచిపోయింది. వెంటనే అప్రమత్తమైన రైల్వే అధికారులు మరో ఇంజిన్ తీసుకొచ్చి రైలుకు అమర్చి పంపేందుకు చర్యలు తీసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి? దురంతో ఎక్స్‌ప్రెస్ వస్తుండడంతో భీమడోలు జంక్షన్ వద్ద సిబ్బంది రైల్వే గేటును మూసివేయగా.. బొలెరో వాహనంలో వచ్చిన కొందరు వ్యక్తులు గేటును ఢీకొట్టి వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వాహనం సరిగ్గా రైల్వే ట్రాక్‌పైన ఆగిపోయింది. అదే సమయంలో రైలు దూసుకొస్తుండడంతో వారు వాహనం దిగి పరారయ్యారు. వేగంగా వచ్చిన రైలు వాహనాన్ని ఢీకొని ఆగిపోయింది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ట్రాక్‌పై నుంచి బొలెరోను తొలగించారు. ఈ ఘటనపై విచారణ ప్రారంభించిన పోలీసులు వాహనంలో వచ్చింది ఎవరన్న దానిపై ఆరా తీస్తున్నారు. పరారైన దుండగుల కోసం గాలిస్తున్నారు.

అనారోగ్యానికి గురైన సీనియర్ నటుడు శరత్ బాబు

హైదరాబాద్ మార్చ్ 30()ఎక్స్ ప్రెస్ న్యూస్(సీనియర్ నటుడు శరత్ బాబు అనారోగ్యానికి గురైనట్లుగా తెలుస్తుంది. ఆయనకు ఏమైందనే దానిపై ఇంకా ఎటువంటి విషయం తెలియరాలేదు కానీ.. ప్రస్తుతానికైతే ఆయన హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నట్లుగా కోలీవుడ్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. క్యారెక్టర్ ఆర్టిస్ట్ కరాటే కల్యాణి కూడా తన ఫేస్‌బుక్ అకౌంట్ వేదికగా శరత్ బాబు త్వరగా కోలుకోవాలంటే ఓ పోస్ట్ చేయడంతో.. శరత్ బాబుకు అసలేమైంది? అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.నటుడు శరత్ బాబు దాదాపు 2000కి పైగా సినిమాలలో నటించారు. ఇప్పటికీ నటిస్తూనే ఉన్నారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'వకీల్ సాబ్' చిత్రంలో ఆయన ఓ కీలక పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. ఇప్పుడు జనానికి నీ అవసరం ఉంది అంటూ ఆయన చెప్పిన డైలాగ్‌కు థియేటర్స్ దద్దరిల్లాయి. ఇదే కాకుండా.. తన వరకు వచ్చిన పాత్రలను ఆయన మిస్ కాకుండా చేస్తూనే ఉన్నారు. అలాంటిది.. సడెన్‌గా ఆయనని హాస్పిటల్‌లో చేర్చారని, ఆయనని పరామర్శించేందుకు ప్రముఖులెందరో వెళుతున్నట్లుగా కోలీవుడ్ మీడియా రాసుకొస్తుంది.

"నాకు ఇష్టమైన హీరో.. అప్పట్లో అమ్మాయిల కలల రాకుమారుడు శరత్ బాబు కోలుకోవాలని మనం స్వామిని వేడుకుందాం.. శ్రీరామరక్ష" అంటూ కరాటే కల్యాణి తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో తెలిపింది. దీంతో అసలు ఆయనకు ఏమైంది? చాలా మంచి నటుడు. ఆయన త్వరగా కోలుకోవాలని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక కరాటే కల్యాణి పోస్ట్‌కు ఒక నెటిజన్ కామెంట్ చేస్తూ.. 'మీరు ఎవరిని కోలుకోవాలని ప్రార్థిస్తే వాళ్లు టపా అంటున్నారు..?? నీకో దండం ఏ రక్షలు పని చేయవు గానీ.. ఇలా పోస్ట్ పెట్టకు.??' అని రాసుకొచ్చారు. దీనికి ఆమె కౌంటర్ ఇస్తూ.. 'నీకు ఇలా అర్థం అయింది కదా నువ్వు కొలుకో.. దరగా.. మానసికంగా నువ్వు బాగాలేవు..' అని సమాధాన మిచ్చింది. ప్రస్తుతం ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

రాష్ట్ర స్థాయిలో మెరిసిన మెదక్ జిల్లా ..

- మెదక్ జిల్లా కు రెండు రాష్ట్ర స్థాయి అవార్డులు..
- ఉత్తమ పంచాయతీ లుగా దొంగల ధర్మారం , చిప్పల్ తుర్తి గ్రామాలు..
- ఉత్తమ సుపరిపాలన లో ఆదర్శంగా నిలిచిన చిప్పల్ తుర్తి గ్రామం, ఫ్రెండ్లి చైల్డ్ పనితీరు కు దొంగల ధర్మారం గ్రామాలకు రాష్ట్ర స్థాయి పురస్కార్..
- గ్రామ సుపరిపాలన లో భాగస్వామ్యం అయిన గ్రామ ప్రజలను , విశేష కృషి చేసిన ప్రజాప్రతినిధులను అధికారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీష్ రావు గారు..

మెదక్, మార్చి 30: (నేటినిజం ప్రతినిధి):మెదక్ జిల్లా మరో సారి అవార్డు ల్లో ఆదర్శంగా నిలిచిందని , జిల్లాకు రెండు రాష్ట్ర స్థాయి అవార్డులు వచ్చాయని తెలిపారు. ఉత్తమ గ్రామ పంచాయతీలుగా మెదక్ జిల్లా మెదక్ నియోజకవర్గం లోని రామయంపేట మండలం దొంగల ధర్మారం గ్రామం, నర్సాపూర్ నియోజకవర్గం లోని చిప్పల్ తుర్తి గ్రామాలు రాష్ట్ర స్థాయి లో అవార్డు లకు ఎంపిక అయ్యాయని అన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడం లో విశేష కృషి చేసినందుకు గాను చిప్పల్ తుర్తి గ్రామానికి అవార్డు ఎంపికయ్యిందని అన్నారు. ఇక గ్రామ పంచాయతీ నుండి చిన్న పిల్లల సంరక్షణ, బర్త్ డే సెలెబ్రేషన్స్ , ఆడపిల్లలకు గ్రామ పంచాయితీ నుండే సుకన్య సంయోజన పథకం కు ఆర్థిక చేయూత అందించడం లో దొంగల ధర్మారం ఆదర్శంగా నిలిచి రాష్ట్ర స్థాయి లో ఎంపిక అయ్యిందని మంత్రి వెల్లడించారు. ఉత్తమ గ్రామ పంచాయితీ లుగా నిలిచిన రెండు గ్రామాలను మంత్రి అభినందించారు. ప్రజలకు సుపరిపాలన దిశగా సేవలు అందించిన్నప్పుడే గ్రామాలు ఐక్యత గా నిలుస్తాయని మంత్రి హరీష్ రావు తన సందేశంలో పేర్కొన్నారు. నేడు అవార్డు లు సాదించిన చిప్పల్ తుర్తి, దొంగల ధర్మారం గ్రామాలు మరిన్ని గ్రామాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.. ఈ సందర్భంగా నియోజకవర్గం లో గ్రామాల అభివృద్ధి కి ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే లకు , భాగస్వామ్యం అయిన రెండు గ్రామాల ప్రజలను , విశేష కృషిని అందించిన ప్రజాప్రతినిధులను, అధికారులను మంత్రి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు..

ఏప్రిల్ 3 నుండి జరుగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల వేళల్లో స్వల్ప మార్పులను గమనించండి

మెదక్, మార్చి 30: (నేటినిజం ప్రతినిధి):ఏప్రిల్ 3 నుండి జరుగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల వేళల్లో చేయబడిన స్వల్ప మార్పులను గమనించ వలసిందిగా విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా విద్యాశాఖాధికారి రాదాకిషన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజూ పరిక్ష వేళలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు ఉంటాయని తెలిపారు.కాగా మొదటి రోజు ప్రథమ భాషగా కాంపోజిట్ కోర్సు తీసుకున్న అభ్యర్థులకు మాత్రం మధ్యాహ్నం 12.50 వరకు పరీక్ష ఉంటుందని అన్నారు. ఉదయం 9:30 నుండి 11:30 వరకు 2 గం. పార్ట్-1 పేపర్ మరియు 11.50 నుండి మధ్యాహ్నం 12.50 వరకు పార్ట్-2 పేపర్లు వ్రాయాల్సి ఉంటుందని డీఈఓ పేర్కొన్నారు. 11:30 నుండి 11:50 వరకు ఖాళీ సమయంలో పార్టు-1 సమాధాన పత్రాలు తీసుకుని పార్ట్-2 ప్రశ్నపత్రాలు మరియు సమాధాన పత్రాలు ఇవ్వడానికి వీలుగా సమయం కేటాయించబడిందని అన్నారు. అదేవిధంగా జనరల్ సైన్స్ పరీక్ష రోజున ఉదయం 9:30 నుండి 11.00 గంటల వరకు ఒకటిన్నర గంటలు ఫిజికల్ సైన్స్, 11. 20 నుండి 12.50 వరకు ఒకటిన్నర గంటలు బయలాజికల్ సైన్స్ పేపర్లు ఉంటాయని, 11.00 గంటల నుండి 11. 20 వరకు ఫిజికల్ సైన్స్ సమాధాన పత్రాలు తీసుకొని బయోలాజికల్ సైన్స్ ప్రశ్నపత్రాలు మరియు సమాధాన పత్రాలు ఇవ్వడానికి సమయం కేటాయించబడిందని ఆయన తెలిపారు. పార్ట్-బిట్ పేపర్ 15 నిమిషాల ముందు మాత్రమే ఇవ్వబడుతుందని అన్నారు. ఫిజికల్ సైన్స్ పేపర్ కు ఉదయం 10:45 గంటలకు బయాలజికల్ సైన్స్ పేపర్ కు మధ్యాహ్నం 12.35 గంటలకు పార్ట్-బి బిట్ పేపర్ ఇవ్వబడుతుందని ఆయన స్పష్టం చేశారు. మిగిలిన అన్ని సబ్జెక్టులకు మాత్రము అరగంట ముందు మాత్రమే అనగా మధ్యాహ్నం 12.00 గంటలకు బిట్ పేపర్ ఇవ్వబడుతుందని తెలిపారు. మూడవ రోజు ఆంగ్ల భాష పరిక్ష రోజు మాత్రం బిట్ పేపరు ప్రశ్నపత్రంతో కలిపి ఇవ్వబడుతుందని, విద్యార్థులు ఈ విషయం గుర్తించాలని, అలాగే నిర్ణీత సమయానికి 5 నిమిషాల మించి (9.35గం.కు) ఆలస్యంగా పరీక్ష కేంద్రానికి వచ్చినచో కేంద్రంలోనికి అనుమతింపబడరని ఈ విషయాలను విద్యార్థులు గమనించాలని సూచించారు. కాగా ప్రభుత్వ గుర్తింపు కార్డు పొందిన వారు తప్ప ఇతరులు ఎవ్వరు పరీక్ష కేంద్రం లోనికి వెళ్లకుండా నిషేధాజ్ఞలు విధించబడ్డాయని రెలిపారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపర్టెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులతో సహా ఎవరికి సెల్ ఫోన్ గాని ఇతర ఎలక్ట్రానిక్ సామాగ్రి గాని పరీక్ష కేంద్రం లోనికి తీసుకొని పోవడానికి అనుమతి లేదని డీఈఓ స్పష్టం చేశారు.

కొత్త టెక్నాలజీతో వంతెన నిర్మాణం : మంత్రి ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్, మార్చి 30:దేశం లోనే ఎక్కడా లేని విధంగా కొత్త టెక్నాలజీతో వంతెన నిర్మాణం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. గురువారం మెండోర మండలంలోని పోచంపాడ్ లో పోచంపాడ్, సోన్ పేట్ గ్రామాల మధ్య నూతన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో తెలంగాణలోని నీటి ప్రాజెక్టులన్నీ అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు శివాలయాలుగా ఉన్న ప్రాజెక్టులు ప్రస్తుతం వైష్ణవాలయాలుగా మారుతున్నాయన్నారు. అందుకు నిదర్శనం రాష్ట్రంలోని ప్రాజెక్టులు అభివృద్ధి చెందడమేనన్నారు. ఎస్సారెస్పీ పునరుజ్జీవన పథకం ద్వారా ప్రాజెక్టుకు పూర్వకలను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనన్నారు. కాకతీయ కాలువ వంతెనపై దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త టెక్నాలజీతో వంతెన నిర్మిస్తున్నామన్నారు. రూ.1.38 కోట్ల నిధులను సీఎం కేసీఆర్ స్వయంగా మంజూరు చేశారన్నారు. వంతెన నిర్మాణాన్ని మూడు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రాజెక్టులు నిండుకుండలా ఉంటున్నాయన్నారు. కాకతీయ కాలువ ద్వారా నిరంతరం నీటి విడుదల చేపట్టడం వలన కాలువపై వంతెన నిర్మాణానికి కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాలేదన్నారు. ప్రస్తుతం నీరు ప్రవహించినా ఇబ్బంది లేకుండా కొత్త టెక్నాలజీతో వంతెన నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. రెండు గ్రామాల మధ్య కాకతీయ కాలువపై రవాణా ఇబ్బంది లేకుండా పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బురుకల సుకన్య కమలాకర్, జడ్పీటీసీ సభ్యుడు తలారి గంగాధర్, సర్పంచులు మిస్బావోద్దిన్, గోలి ప్రకాష్, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ నవీన్ గౌడ్, ఎంపీటీసీ సభ్యుడు జాన్ బాబు, కో ఆప్షన్ సభ్యుడు బాబా, ప్రాజెక్ట్ ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ చక్రపాణి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాంగంపేట శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించండి - సీతారామన్ కు జగన్ వినతి..

న్యూఢిల్లీ, మార్చి 30: ఎపికి రావాల్సిన వివిధ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎపి ముఖ్యమంత్రి జగన్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను కోరారు.. అలాగే పోలవరం నిర్మాణం వేగవంతం చేసేందుకు రూ.10వేల కోట్లు అడ్వాన్స్ గా ఇవ్వాలని అభ్యర్థించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన నేటి ఉదయం ఆర్థికమంత్రితో భేటి అయ్యారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి రాష్ట్రానికి ఇవ్వాల్సిన బకాయిలు సుమారు రూ.2,500 కోట్లు ఉన్నాయని, వెంటనే ఈ డబ్బు మంజూరుచేయాలని కోరారు.. రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం తప్పులేకున్నా,రుణాలపై కేంద్రం ఆంక్షలు విధించడం సరికాదని ఆమెకు వివరించారు. నిబంధనలు ప్రకారం ఇచ్చిన రుణ పరిమితిని కూడా తగ్గించారని, 2021-22లో రూ.42, 472 కోట్ల రుణపరిమితి కల్పించి, తదుపరి కాలంలో రూ.17,923 కోట్లుకు కుదించారని తెలిపారు. ఈ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ డిస్కంల నుంచి ఏపీ జెన్‌కోకు, 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకూ సరఫరాచేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉందని, ఈ డబ్బును వెంటనే ఇప్పించాల్సిందిగా కోరారు సీఎం జగన్.

మరోవైపు, 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్రానికి రీసోర్స్ గ్యాప్ ఫండింగ్ కింద రూ.36,625 కోట్ల రూపాయలు పెండింగులో ఉన్నాయని, వాటిని విడుదల చేసేలా చూడాలని కేంద్ర ఆర్థిక మంత్రిని కోరారు సీఎం..పోలవరం ప్రాజెక్టును వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి అడహాక్ గా రూ.10 వేల కోట్లు మంజూరు చేయాలని కోరిన సీఎం. దయాఫ్రం వాల్ ప్రాంతంలో చేయాల్సిన మరమ్మతులకు దాదాపు రూ.2020 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని, వెంటనే ఈ నిధులు విడుదలచేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా ఖర్చుచేసిన రూ.2600.74 కోట్ల రూపాయలను సత్వరమే రీయింబర్స్ చేయాలని కోరారు.. పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్‌అడ్వయిజరీ కమిటీ రూ. 55,548 కోట్లుగా నిర్ధారించిందని,. దీనికి వెంటనే ఆమోదం తెలపాలని ఆర్థికమంత్రిని ముఖ్యమంత్రి కోరారు..ఈ భేటి అనంతరం జగన్ ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరారు.

జనపనార, రేగు, అవిసె లాంటి వ్యవసాయ వ్యర్థాలు ఉపయోగించి నూలు ఉత్పత్తి, వాణిజ్యీకరణ కోసం న్యూఢిల్లీకి చెందిన మెసర్స్ సాహి ఫ్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ కు సహకారం

న్యూఢిల్లీ, మార్చి 30:స్వచ్ఛభారత్ మిషన్- అర్బన్ 2.0 కింద వ్యర్థరహిత నగరాల అభివృద్ధి, స్వచ్ఛత అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకుని వ్యర్థాల నిర్వహణ రంగంలో వాణిజ్యపరంగా అభివృద్ధి చేయడానికి వినూత్న/స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ప్రతిపాదనలు పంపాలని భారతీయ సంస్థలను కోరింది. దేశంలో నగరాలకు వ్యర్థాల నుంచి విముక్తి కలిగించి వ్యర్థాల నుంచి సంపద సృష్టించాలన్న లక్ష్యంతో శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖకు అనుబంధంగా చట్టబద్ధ సంస్థగా పనిచేస్తున్న టెక్నాలజీ డెవలప్మెంట్ బోర్డు ప్రతిపాదనలు ఆహ్వానించింది.

అందిన ప్రతిపాదనలు పరిశీలించిన టెక్నాలజీ డెవలప్మెంట్ బోర్డు ఈ రోజు న్యూఢిల్లీకి చెందిన మెసర్స్ సాహి ఫ్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ తో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. టెక్నాలజీ డెవలప్మెంట్ బోర్డుతో కుదిరిన అవగాహన ఒప్పందం మేరకు జనపనార, రేగు, అవిసె లాంటి వ్యవసాయ వ్యర్థాలు ఉపయోగించి నూలు ఉత్పత్తి, వాణిజ్యీకరణ కార్యకలాపాలు చేపడుతుంది. మొత్తం ప్రాజెక్టు వ్యయం 2.08 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. మొత్తం వ్యయంలో టెక్నాలజీ డెవలప్మెంట్ బోర్డు 1.38 కోట్ల రూపాయలను సమకూరుస్తుంది.

పారిశ్రామిక జనపనార (తిఊవఎజూ)లో 0.3% కంటే తక్కువ టెట్రా హైడ్రో కానబినాల్ (ఉఊఅ) కలిగి ఉండే గంజాయి సాటివా కలిగి ఉంటుంది. చిన్న గోధుమ గింజలు (తిఊవఎజూ) ప్రోటీన్, ఫైబర్ , ఆరోగ్యకరమైన కొవ్వు ఆమ్లాలు కలిగి పోషకాహారంగా ఉంటాయి, వీటిలో ఒమేగా-3, ఒమేగా-6 ఉంటాయి. వీటివల్ల అనేక వ్యాధుల తీవ్రత తగ్గుతుంది. గుండె, చర్మం, కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

అదనంగా, సెల్యులోజ్, హెమి సెల్యులోజ్, పెక్టిన్, లిగ్నిన్ మొదలైన యాంటీ బాక్టీరియల్ లక్షణాలను జనపనార కాండం కలిగి ఉంటుంది. వాటి కూర్పు కారణంగా యూవీ కిరణాల ప్రసారాన్ని అడ్డుకుంటుంది. పత్తితో పోలిస్తే జనపనార సాగులో తక్కువ మొత్తంలో నీటిని వినియోగిస్తారు. పత్తి పాలిస్టర్ నూలుతో పోల్చి చూస్తే జనపనార తక్కువ కార్బన్‌డయాక్సైడ్ ను విడుదల చేస్తుంది. తక్కువ ఇంధనాన్ని మెరుగైన కార్బన్ సీక్వెస్ట్రేషన్‌ను ఉపయోగిస్తుంది. అయితే,స్థిరమైన, పర్యావరణ అనుకూలమైన ఫైబర్ మరియు బలమైన అత్యంత మన్నికైన సహజ వస్త్ర ఫైబర్‌లలో ఒకటిగా ఉన్నప్పటికీ సరైన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడంతో జనపనార వినియోగం ఎక్కువగా లేదు. వ్యర్థాల నుంచి సంపద సృష్టించడానికి వినూత్న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మూడు దశల్లో వ్యర్థాలను శుద్ధి చేసి నూలు/నూలు ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తారు.

జనపనార కాండం నుంచి ఉత్పత్తి చేసే నూలు వృత్తాకార ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దోహదపడడమే కాకుండా రైతుల ఆదాయాన్ని ఏడు రెట్ల వరకు పెంచుతుంది.

ఈ సందర్భంగా టెక్నాలజీ డెవలప్మెంట్ బోర్డు కార్యదర్శి రాజేష్ కుమార్ పాఠక్ మాట్లాడుతూ "సామాన్యుల జీవన సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి వినూత్న స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి సహాయ సహకారం అందించేందుకు టెక్నాలజీ డెవలప్మెంట్ బోర్డు సిద్ధంగా ఉంది. అనేక అంకుర సంస్థలు నూతన రంగాప్రవేశిస్తున్నాయి. తమ ప్రయత్నాలు విజయం సాధించడానికి ఆర్థిక సహాయాన్ని కోరుతున్నాయి. వ్యవసాయ వ్యర్థాల నుంచి నూలు ఉత్పత్తి చేయడానికి వినూత్న సాంకేతి

తగ్గనున్న మందుల రేట్లు.. కేంద్రం కీలక నిర్ణయం..

న్యూ ఢిల్లీ మార్చ్ 30()ఎక్స్ ప్రెస్ న్యూస్() : ఇకపై అన్ని అరుదైన వ్యాధుల చికిత్సల కోసం దిగుమతి చేసుకునే మందులు, ప్రత్యేక వైద్య ప్రయోజనాల కోసం వినియోగించే ఆహారం పై కస్టమ్స్ సుంకం పూర్తిగా మినహాయించనుంది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. అరుదైన వ్యాధుల చికిత్సలో ఉపయోగించే మందులు, ఔషధాల కోసం కస్టమ్స్ సుంకం ఉపశమనం కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞాపనలు వచ్చిన నేపథ్యంలో కస్టమ్స్ సుంకం నుంచి పూర్తి మినహాయింపు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

అరుదైన వ్యాధుల కోసం జాతీయ పాలసీ 2021 కింద జాబితా చేయబడిన వ్యాధుల చికిత్స కోసం.. వ్యక్తిగత ఉపయోగం కోసం దిగుమతి చేసుకున్న అన్ని మందులు.. ప్రత్యేక వైద్య ప్రయోజనాల కోసం ఉపయోగించే ఆహారంపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం నుంచి పూర్తి మినహాయింపును కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. కస్టమ్స్ సుంకం నుంచి పూర్తి మినహాయింపును పొందేందుకు, వ్యక్తిగత దిగుమతిదారు కేంద్ర లేదా రాష్ట్ర డైరెక్టర్ హెల్త్ సర్వీసెస్ నుంచి, జిల్లా వైద్య అధికారి/జిల్లా సివిల్ సర్జన్ నుండి సర్టిఫికేట్‌ను సమర్పించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు ఔషధాలపై 10 శాతంగా ప్రాథమిక కస్టమ్స్ సుంకం ఉంది. కొన్ని వర్గాల ప్రాణాలను రక్షించే మందులు, టీకాలపై రాయితీ రేటు 5 శాతంగా కేంద్రం ఉంచింది. వెన్నెముక కండరాల క్షీణత, కండరాల బలహీనత చికిత్స కోసం ఇప్పటికే పేర్కొన్న ఔషధాలకు మినహాయింపులు ఇస్తూ ఆర్థిక శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. 10 కిలోల బరువున్న పిల్లలకు, కొన్ని అరుదైన వ్యాధుల చికిత్సకు వార్షిక ఖర్చు సంవత్సరానికి 10 లక్షల నుంచి 1 కోటి కంటే ఎక్కువ అవుతుంది. చికిత్స జీవితకాలం ఉండటం వల్ల ఔషధ మోతాదు ఖర్చు పెరుగుతుందని కేంద్రం అంచనా వేసింది. కస్టమ్స్ సుంకం మినహాయింపు వలన గణనీయమైన ఖర్చు ఆదా అవుతుందని రోగులకు అవసరమైన ఉపశమనం లభిస్తుందని కేంద్రం భావించింది. వివిధ క్యాన్సర్ల చికిత్సలో ఉపయోగించే పెంబ్రోలిజుమాబ్ మందులకు ప్రాథమిక కస్టమ్స్ సుంకం నుంచి కేంద్రం పూర్తిగా మినహాయింపు ఇచ్చింది.

'ఎస్‌బిఎం-యు 2.0' కింద 'ఓడీఎఫ్' నుంచి వ్యర్థరహిత నగరాలవైపు పయనం

న్యూఢిల్లీ, మార్చి 30: గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వాన 2014 నుంచి పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణలో భారతదేశం పరివర్తనాత్మకంగా ముందంజ వేసిందని కేంద్ర గృహనిర్మాణ-పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ హర్‌దీప్ ఎస్.పూరి అన్నారు. ఆ మేరకు ప్రతి ప్రభుత్వ పథకానికీ స్వచ్ఛత మూలస్తంభంగానే కాకుండా పౌరుల జీవనశైలిలో భాగమైందని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ (ఎస్‌బిఎం-యు) అనేది జన భాగస్వామ్య సూత్రాన్ని అనుసరించే తొలి బృహత్ కార్యక్రమం. ప్రజా నాయకత్వం, యాజమాన్యం ఫలితంగా ప్రభుత్వ కార్యక్రమమైన 'ఎస్‌బిఎం-యు' ప్రజా ఉద్యమంగా మారింది. మహిళల నేతృత్వాన ప్రజా ఉద్యమం కింద చేపట్టిన 'వ్యర్థరహిత నగరాల కోసం ర్యాలీ'లో భాగంగా లక్షలాది పౌరులు తమతమ వీధులు, పరిసరాలు, పార్కులను శుభ్రపరిచే బాధ్యతను స్వీకరించడాన్ని మంత్రి కొనియాడారు.

ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో కొన్ని అద్భుత విజయాలను వివరించే 'స్టోరీస్ ఆఫ్ ఛేంజ్' సంగ్రహాన్ని శ్రీ పూరి ఆవిష్కరించారు. మహిళా స్వయం సహాయ సంఘాలకు చెందిన 300 మందికిపైగా సభ్యులు వివిధ నగరాల్లో పర్యటించి వ్యర్థాల నిర్వహణ పద్ధతులను అధ్యయనం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విధంగా మార్పువైపు పయనానికి నాంది పలికిన 'స్వచ్ఛత దూతల'ను మంత్రి అభినందించారు. వీరిలో చాలామంది తొలిసారి ఇలాంటి ప్రయాణాలు చేశారని పేర్కొన్నారు. పలువురితో చర్చించడానికి, నేర్చుకోవడానికి ఈ సుసంపన్న ప్రయాణానుభవం ఒక వేదికగా మారిందని తెలిపారు. ఈ పారిశుధ్య-వ్యర్థాల నిర్వహణలో మొత్తం నాలుగు లక్షల మంది మహిళలు నిమగ్నమయ్యారని, పట్టణ భారతంలో ఇప్పుడిది ఒక పరిశ్రమగా మారిందన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా, వేము మహిళలను గౌరవించడమే కాకుండా కచ్చితమైన జీవనోపాధి అవకాశాలను కూడా అందించాం.

న్యూఢిల్లీలో నిర్వహించిన 'స్వచ్ఛోత్సవ్-2023: వ్యర్థరహిత నగరాల (జిఎఫ్‌సి) కోసం ర్యాలీ' కార్యక్రమంలో పాల్గొన్నవారిని ఉద్దేశించి శ్రీ పూరి ప్రసంగించారు. భారత్‌లో అంతర్జాతీయ వ్యర్థరహిత దినోత్సవం-2023 నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమాన్ని జిఐజడ్, పర్యావరణ-ప్రకృతి పరిరక్షణ-అణుభద్రత, వినియోగదారుల రక్షణ మంత్రిత్వశాఖ, 'యుఎన్ఇపి, యుఎన్ హ్యాబిటట్ తదితరాల సహకారంతో కేంద్ర గృహనిర్మాణ-పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ నిర్వహించింది. ఇందులో భాగంగా వ్యర్థరహిత నగరాల్లో ఆచరణలోగల ఉత్తమ పద్ధతులు, 'జిఎఫ్‌సి'ల దిశగా కృషిలో మహిళలు-యువత, 'జిఎఫ్‌సి'ల దిశగా వ్యాపారాలు-సాంకేతికత తదితర అంశాలపై చర్చలు సాగాయి. మేయర్లు, కమిషనర్లు, మిషన్ డైరెక్టర్లు, వ్యాపార-సాంకేతిక నిపుణులు, పారిశుధ్య ఉద్యమ నేతృత్వం వహిస్తున్న మహిళలు-యువతసహా పారిశుధ్యం, సాంకేతిక సంస్థలు, అభివృద్ధి భాగస్వాములు తదితర 350 మందికిపైగా ప్రతినిధులు ఈ చర్చల్లో పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ మిషన్ సాధించిన విజయాల గురించి మంత్రి ఈ సందర్భంగా వివరించారు. పట్టణ భారతం ఇప్పటికే బహిరంగ విసర్జన రహితం (ఓడీఎఫ్)గా మారిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 4,715 నగర స్థానిక పాలక మండళ్లు (యుఎల్‌బి) 100 శాతం 'ఓడిఎఫ్' స్థాయిని సాధించాయన్నారు. అలాగే వినియోగంలోగల పరిశుభ్ర మరుగుదొడ్ల సదుపాయంతో 3,547 'యుఎల్‌బి'లు 'ఓడీఎఫ్ ప్లస్' స్థాయిని అందుకున్నాయని తెలిపారు. మరోవైపు పూర్తిస్థాయి విసర్జక మడ్డి నిర్వహణ సదుపాయాలతో 1,191 'యుఎల్‌బి'లు 'ఓడీఎఫ్ ప్లస్ ప్లస్' స్థాయికి చేరాయని వెల్లడించారు. దేశంలో వ్యర్థాల శుద్ధి పరిమాణం 2014లో 17 శాతం కాగా, ఇది దాదాపు నాలుగు రెట్లు పెరిగి నేడు 75 శాతానికి చేరిందని పేర్కొన్నారు. దేశంలోని 97 శాతం వార్డులలో ఇంటింటి చెత్త సేకరణ 100 శాతానికి చేరడం, అన్ని 'యుఎల్‌బి'ల పరిధిలోని దాదాపు 90 శాతం వార్డులలో పౌరుల ఇళ్లవద్దనే వ్యర్థాల విభజన ఈ విజయాల సాధనకు దోహదం చేశాయని చెప్పారు.

ఈ నేపథ్యంలో సంపూర్ణ వ్యర్థరహితం కావాలని భారతదేశం లక్ష్య నిర్దేశం చేసుకుంది. ఈ దిశగా స్వచ్ఛభారత్-పట్టణ లక్ష్యాల సాధనలో దేశవ్యాప్తంగా కనిపించిన దృఢదీక్ష, సంకల్పం 'ఎస్‌బిఎం-యు 2.0' కింద రెట్టింపు కాగలవని శ్రీ పూరి విశ్వాసం వ్యక్తం చేశారు. వినియోగ విధానాలలో మార్పులతోపాటు పట్టణీకరణ వేగంతో వ్యర్థాల పరిమాణం కూడా పెరుగుతున్నందున దేశంలో వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంచడంలో నేటి 'వ్యర్థ రహిత నగరాలు' ర్యాలీకిగల ప్రాముఖ్యాన్ని ఆయన ప్రముఖంగా వివరించారు. దేశంలోని నగరాల మధ్య ఉద్యమ స్ఫూర్తితో ఆరోగ్యకర స్పర్ధాత్మకతను పెంచేలా 2018 జనవరిలో ప్రారంభించిన 'జిఎఫ్‌సి-స్టార్' రేటింగ్ పద్ధతి గురించి మంత్రి ప్రస్తావించారు. తొలుత 56 నగరాలతో ప్రారంభమైన ఈ ధ్రువీకరణ తొలి ఏడాదిలో 56 నగరాలకు పరిమితం కాగా, ఇవాళ 445 నగరాల స్థాయికి పెరిగిందన్నారు. ఈ నేపథ్యంలో 2024 అక్టోబరు నాటికి దేశంలో '3 స్టార్' వ్యర్థరహిత నగరాల సంఖ్య కనీసం 1,000కి చేరాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

పారిస్ ఒప్పందం నిర్దేశిత లక్ష్యాల సాధనలో భారతదేశానికి వ్యర్థాల నిర్వహణ ఓ కీలకాంశం. ఈ మేరకు గత సంవత్సరం జూన్‌లో ప్రధానమంత్రి 'లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్' (లైఫ్) పేరిట వినూత్న ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. తద్వారా మన జీవితాల్లో వృత్తాకార ఆర్థిక వ్యవస్థ, 'వ్యర్థం నుంచి అర్థం' భావనలను ప్రోదిచేస్తూ మనమంతా 'భూగోళ మిత్రులు'గా మారాలని పిలుపునిచ్చారు. తదనుగుణంగా వృత్తాకార ఆర్థిక వ్యవస్థ సాకారానికి 2023-24 బడ్జెట్ తన నిబద్ధతను చాటింది. అందులో భాగంగా తడి-పొడి వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణపై మెరుగ్గా దృష్టి సారించనున్నట్లు ప్రకటించింది.

కార్యక్రమంలో గృహనిర్మాణ-పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ మనోజ్ జోషి మాట్లాడుతూ- వృత్తాకార వ్యర్థాల నిర్వహణలో, వాటిని విలువైన వనరులుగా మార్చే వ్యర్థరహిత విధానం అమలులో మహిళా నాయకత్వ పాత్రను ప్రశంసించారు. స్వయం సహాయక సంఘాల పనితీరును వృత్తిపరమైన స్థాయికి పెంచాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. తద్వారా ఈ బృందాలకు అధికాదాయ మార్గం చూపవచ్చునని పేర్కొన్నారు. అలాగే గౌరవనీయ ప్రధాని దార్శనికత మేరకు 'వ్యర్థాల నిర్వహణలో మహిళలు' స్థాయి నుంచి 'మహిళల నేతృత్వంలో వ్యర్థరహిత నగరాలు' కార్యక్రమం ఆశించిన ఫలితాలిస్తున్నదని తెలిపారు.

చివరగా మంత్రి మాట్లాడుతూ- వ్యర్థరహిత నగరాలకు సంబంధించి 'స్వచ్ఛత నవరత్నాలు' ప్రతిజ్ఞపై సంతకాలు చేసిన నగరాల మేయర్లు, కమిషనర్లను ప్రశంసించారు. దీనికి అనుగుణంగా 'జిఎఫ్‌సి' భావనపై ప్రతి పౌరుడికీ అవగాహన పెంచడంలో వారు మరింతగా కృషి చేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా వ్యర్థరహిత దినోత్సవ నిర్వహణలో సహకరించిన ఐరాస, భారత విభాగంతోపాటు ఇతర భాగస్వామ్య సంస్థలకు, స్వచ్ఛత ఉద్యమానికి సదా సహకరిస్తున్న రాష్ట్రాలు/నగరాల ప్రతినిధులకు శ్రీ పూరి కృతజ్ఞతలు తెలిపారు.

వేద మంత్రోచ్ఛారణల మధ్య కన్నుల పండుగగా భద్రాద్రి రాముడి కల్యాణం

భద్రాచలం మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: 'శ్రీరామ.. జయ రామ.. జయ జయ రామ..' అని భక్తుల హర్షధ్వానాల నడుమ.. పండితుల వేద మంత్రోచ్ఛారణలు.. మంగళ వాద్యాల ప్రతిధ్వనుల మధ్య భద్రాచలంలోని మిథిలా ప్రాంగణంలో అభిజిత్ ముహూర్తాన శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం తెల్లవారుజామున ఆలయ అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం భక్తుల కోలాహలం ప్రారంభమైంది. అనంతరం నివేదన, పాత్తుమురై, మూలవరులకు అభిషేకం నిర్వహించారు. మంగళశాసనాలు పఠించారు. గర్భగుడిలోని మూలమూర్తులకు ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తుల కోలాహలం, మంగళవాద్యాలు, కోలాట నృత్యాల నడుమ ఉత్సవమూర్తులను ఊరేగింపుగా మిథిలా ప్రాంగణానికి తీసుకువచ్చారు. స్టేడియంలోని కల్యాణ పీఠంపై ఉత్సవమూర్తులను ఉంచి రామయ్య గుణగణాలు, సీతమ్మ అణకువ, అందచందాలను వర్ణించారు. భక్తరామదాసు సీతారాముల కోసం చేయించిన ఆభరణాలు, ఆలయ క్షేత్ర ప్రాశస్త్యం, కల్యాణ మహోత్సవ విశిష్టతను భక్తులకు వివరించారు. అభిజిత్ ముహూర్తాన అర్చకులు సీతారాముల శిరస్సులపై జీలకర్ర బెల్లం ఉంచారు. సీతమ్మకు మాంగళ్య ధారణ చేశారు. సీతారాములను వధూవరులుగా చూసి భక్తులు తరించారు. సీతా రామచంద్రులకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. తొలుత భద్రాద్రి రామునికి దేవాలయంలో ద్రువమూర్తుల కల్యాణం చేశారు. తరువాత మంగళవాయిద్యాలు మార్మోగుతుండగా.. భక్తుల జయజయ ధ్వానాల మధ్య పల్లకీలో కల్యాణ మండపానికి స్వామివారు తరలివచ్చారు. ముందుగా తిరుకల్యాణానికి సంకల్పం చేసి సర్వ విజ్ఞాన శాంతి కోసం విశ్వక్సేన పూజ నిర్వహించారు. విష్ణు సంబంధమైన అన్ని పూజా శుభ కార్యక్రమాలకు విశ్వక్సేనుడి పూజ చేయడం ఆనవాయితీ. ఈ తంతు జరిగాక పుణ్యాహవచనం చేశారు. మంత్ర పూజల్లో కల్యాణానికి వినియోగించే సకల సామాగ్రికి ప్రోక్షణ చేశారు.

'న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రామ్' ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 30:కేంద్ర ప్రభుత్వం కొత్త కేంద్ర ప్రాయోజిత పథకాన్ని ప్రారంభించింది, 2022-23 మొదలు కొని 2026-27 వరకు ఐదేండ్ల కాలం అమలు పరిచేలా "న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రామ్" (ఎన్.ఎల్.పి.) ప్రారంభించింది.

మొత్తం రూ.1037.90 కోట్ల ఆర్థిక వ్యయంతో దీనిని అమలు చేయనున్నారు. ఇందులో కేంద్ర వాటా రూ. 700 కోట్లు. మరో రూ.337.90 కోట్లు రాష్ట్రాల వాటాగా దీనిని అమలు చేయనున్నారు. 15 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల 5.00 కోట్ల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు వీలుగా దీనిని అమలు చేయడం ఎన్.ఎల్.పి లక్ష్యం. ఈ పథకంలో ఐదు భాగాలు ఉన్నాయి: (తి) ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రం, (తితి) క్లిష్టమైన జీవన నైపుణ్యాలు, (తితితి) వృత్తి నైపుణ్యాల అభివృద్ధి, (తిల) ప్రాథమిక విద్య మరియు (ల) నిరంతర విద్య. ఈ పథకం లబ్ధిదారులను రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలలోని సర్వేయర్లు మొబైల్ యాప్‌లో ఇంటింటికి సర్వే చేసి గుర్తిస్తారు. అక్షరాస్యులు కాని వారు మొబైల్ యాప్ ద్వారా ఎక్కడి నుండైనా నేరుగా నమోదు చేసుకోవడం ద్వారా కూడా పథకం యొక్క ప్రయోజనాన్ని పొందవచ్చు. ఈ పథకం ప్రధానంగా బోధన మరియు అభ్యాసం కోసం స్వచ్ఛంద సేవపై ఆధారపడి ఉంటుంది. ఈ ప్రయోజనం కోసం వాలంటీర్లు మొబైల్ యాప్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు. ఈ పథకం సాంకేతికతపై ఆధారపడి ఉంటుంది మరియు ప్రధానంగా ఆన్‌లైన్ మోడ్ ద్వారా అమలు చేయబడుతుంది. బోధనా అభ్యాస సామగ్రి మరియు వనరులు ఎన్.సి.ఇ.ఆర్.టి యొక్క దీక్షా ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులో ఉంచబడ్డాయి. మొబైల్-యాప్‌ల ద్వారా వీటిని యాక్సెస్ చేయవచ్చు. ఇంకా, టీవీ, రేడియో, సామాజిక చేత్నా కేంద్రం మొదలైన ఇతర మోడ్‌లు కూడా ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యా శాస్త్రం యొక్క వ్యాప్తికి ఉపయోగించబడతాయి. 15 ఏళ్లు పైబడిన అక్షరాస్యులు కాని వారందరూ పథకం ప్రయోజనాలను పొందవచ్చు. ఈ సమాచారాన్ని విద్యాశాఖ సహాయ మంత్రి శ్రీమతిఅన్నపూర్ణా దేవి ఈరోజు రాజ్యసభకు ఇచ్చిన ఒక లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

హైదరాబాద్‌లో కొత్తగా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాన్ని ప్రారంభించిన యూఐడీఏఐ ప్రాంతీయ కార్యాలయం

న్యూఢిల్లీ, మార్చి 30:భారత విశిష్ట ప్రాధికార సంస్థ ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్‌పై దృష్టి సారించి ఆధార్ హోల్డర్‌లకు మెరుగైన అనుభవాన్ని అందించడానికి నిబద్ధతతో సమకాలీకరించి కొత్త 'గ్రీవెన్స్ రిడ్రెసల్ సెంటర్'ను ప్రారంభించింది.

హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా మరియు కేంద్రపాలిత ప్రాంతమైన అండమాన్ ఉ నికోబార్ దీవుల నివాసితులకు ఆధార్ సంబంధిత సేవలను అందిస్తుంది. సగటున 200 మంది నివాసితులు తమ ఫిర్యాదుల పరిష్కారం కోసం హైదరాబాద్ ఆర్ఓ కార్యాలయానికి వస్తుంటారు.

ఈ కార్యాలయంలో పూర్తి ఎయిర్ కండిషన్డ్ సదుపాయంతో పాటు కూర్చునేందుకు తగిన ఏర్పాట్లు ఉన్నాయి. అలాగే చక్రాల కుర్చీలు మరియు సీసీటీవీ నిఘా వంటి అన్ని ప్రాథమిక సౌకర్యాలు ఉన్నాయి. దివ్యాంగులు మరియు వృద్ధుల అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని ఈ కేంద్రం రూపొందించబడింది.

యూఐడీఏఐ సీఈఓ డాక్టర్ సౌరభ్ గార్గ్ మాట్లాడుతూ ప్రజలకు సేవా అనుభవాన్ని మెరుగుపరచడానికి హైదరాబాద్ ఆర్ఓ చేసిన కృషిని అభినందించారు. ఆధార్ స్వీకరణ మరియు వినియోగంలో నిరంతర వృద్ధి ఉందని డాక్టర్ గార్గ్ తెలిపారు. యూఐడీఏఐ మరియు దాని కార్యాలయాలు నివాసితుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాయని ఆయన నొక్కి చెప్పారు.

మొత్తంగా యూఐడీఏఐ ఇప్పటవరకు 1.36 బిలియన్లకు పైగా ఆధార్‌లను జారీ చేసింది. సగటున రోజుకు 70 మిలియన్ల ఆధార్ ప్రామాణీకరణ లావాదేవీలు జరుగుతున్నాయి.ప్రజల జీవన సౌలభ్యాన్ని ఇది ఏ విధంగా సులభతరం చేసిందో ఈ సంఖ్య సూచిస్తుంది.

మౌలిక సదుపాయాలపై ఏర్పాటైన జీ-20 వర్కింగ్ గ్రూప్ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 30:భారత్ అధ్యక్షతన మౌలిక సదుపాయాలపై ఏర్పాటైన జీ-20 వర్కింగ్ గ్రూప్ 2వ సమావేశం విశాఖపట్నంలో 2023 మార్చి 29న విజయవంతంగా ముగిసింది. భారతదేశం, ఆస్ట్రేలియా, బ్రెజిల్ దేశాలకు చెందిన విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖల అధ్యక్షతన రెండు రోజుల పాటు వర్కింగ్ గ్రూప్ సమావేశం జరిగింది. జీ-20 లో సభ్యత్వం కలిగి ఉన్న 14 దేశాలు, 8 ప్రత్యేక ఆహ్వానిత దేశాలు, 10 అంతర్జాతీయ సంస్థలకు చెందిన 57 మంది ప్రతినిధులు సమావేశంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు,

మౌలిక సదుపాయాల పెట్టుబడులు, మౌలిక సదుపాయాలను ఒక ఆస్తిగా పరిగణించి అభివృద్ధి చేయడం, నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, మౌలిక సదుపాయాల కల్పన రంగంలో వినూత్న విధానాల్లో పెట్టుబడులు ఆకర్షించడం లాంటి వివిధ అంశాలు వర్కింగ్ గ్రూప్ సమావేశంలో చర్చకు వచ్చాయి.

2023 మౌలిక రంగం కార్యాచరణ ప్రణాళికలో భవిష్యత్తు నగరాల అభివృద్ధికి నిధులు సమీకరించడం, కార్యాచరణలో పొందుపరిచిన ఇతర ప్రాధాన్యతా అంశాలపై వర్కింగ్ గ్రూప్ చర్చించింది.

ఏడాది కాలంలో అమలు చేయ తలపెట్టిన ప్రధాన అంశంగా గుర్తించిన ' భవిష్యత్తు నగరాల అభివృద్ధి- సుస్థిర, సమగ్ర, సంపూర్ణ అభివృద్ధి సాధన' అనే అంశంపై సమావేశంలో ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి చర్చలు జరిపారు. నగరాలను ఆర్థికాభివృద్ధి కేంద్రాలుగా అభివృద్ధి చేయడం, పట్టణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు సమీకరించడం, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడం లాంటి అంశాలను ప్రతినిధులు చర్చించారు. భవిష్యత్తు నగరాల అభివృద్ధి చేయడానికి అమలు చేస్తున్న కార్యక్రమాలకు ఎదురవుతున్న నిధుల సమస్య పరిష్కారానికి మౌలిక సదుపాయాల రంగంలోకి ప్రైవేటు పెట్టుబడులు వచ్చేలా చూసేందుకు అమలు చేయాల్సిన వినూత్న విధానా లు, మౌలిక సదుపాయాల కల్పనకు అమలు చేస్తున్న ప్రాజెక్టులలో నాణ్యతా మౌలిక పెట్టుబడి (క్యూఐఐ) విధానాన్ని అమలు చేయడానికి గల అవకాశాలు లాంటి ముఖ్యమైన అంశాలపై ప్రతినిధులు చర్చలు జరిపారు. పెట్టుబడుల కల్పనకు జరుగుతున్న నిధుల సమాచారాన్ని పూర్తిగా క్రోడీకరించి ప్రైవేటు రంగానికి అందుబాటులో ఉంచే అంశంపై కూడా సమావేశం సవివరంగా చర్చలు జరిపింది.

భారత్‌కు జపాన్ నుంచి 'అధికారిక అభివృద్ధి సాయం' (ఓడీఏ)

న్యూఢిల్లీ, మార్చి 30:సుమారు 98.612 బిలియన్ల జపానీస్ యెన్ (దాదాపు రూ.5,509 కోట్లు) వ్యయంతో పట్నా మెట్రో రైల్ నిర్మాణ ప్రాజెక్ట్ (ఎ), 612 బిలియన్ల జపానీస్ యెన్ (సుమారు రూ.5,509 కోట్లు), 9.308 బిలియన్ల జపనీస్ యెన్‌లతో (సుమారు రూ.520 కోట్లు) పశ్చిమ బంగాల్‌లో అటవీ ఉ జీవ వైవిధ్య పరిరక్షణ కోసం వాతావరణ మార్పుల అధ్యయన ప్రాజెక్ట్, 18.894 బిలియన్ల జపానీస్ యెన్‌లతో (సుమారు రూ.1,055.53 కోట్లు) రాజస్థాన్ నీటి రంగ జీవనోపాధి మెరుగుదల ప్రాజెక్ట్ (ఎఎ) కోసం భారత ఆర్థిక వ్యవహారాల విభాగం అదనపు కార్యదర్శి శ్రీ.రజత్ కుమార్ మిశ్రా, భారతదేశంలో జపాన్ రాయబారి సుజుకి హిరోషి మధ్య ఈ రోజు ఒప్పందం జరిగింది.

కొత్త మెట్రో కారిడార్ 1 ఉ 2ను నిర్మించడం ద్వారా పాట్నాలో వాహన రద్దీ పెరుగుదలకు పరిష్కారం చూపడం పట్నా మెట్రో రైల్ నిర్మాణ ప్రాజెక్ట్ లక్ష్యం. తద్వారా, పట్టణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దోహదం చేయడం, వాతావరణ మార్పులను నియంత్రించడానికి ఇది దోహదపడుతుంది.

రాష్ట్రంలో వాతావరణ మార్పులను నియంత్రించడం, పర్యావరణ వ్యవస్థ ఆధారిత వాతావరణ మార్పుల చర్యలు, జీవవైవిధ్య పరిరక్షణ ఉ పునరుద్ధరణ, జీవనోపాధి మెరుగుదల కార్యకలాపాలు, సంస్థాగతంగా బలోపేతం చేస్తూ పర్యావరణ వ్యవస్థలను పరిరక్షించడం ఉ పునరుద్ధరించడం, తద్వారా స్థిరమైన సామాజిక-ఆర్థిక అభివృద్ధికి దోహదపడడం పశ్చిమ బెంగాల్‌లో వాతావరణ మార్పుల కోసం అటవీ ఉ జీవ వైవిధ్య పరిరక్షణ ప్రాజెక్ట్ ఉద్దేశం.

రాజస్థాన్ నీటి రంగ జీవనోపాధి మెరుగుదల ప్రాజెక్ట్, రైతుల జీవనోపాధిని మెరుగుపరచడంతోపాటు రాష్ట్రంలో వ్యవసాయం, నీటిపారుదల రంగంలో స్త్రీ, పురుష రైతుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. నీటి వినియోగ సామర్థ్యం, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడం ద్వారా, ప్రస్తుతం ఉన్న నీటి పారుదల సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా, స్త్రీ ఉ పురుష రైతుల భాగస్వామ్యం ఆధారంగా వ్యవసాయ మద్దతు సేవలను అందించడం ద్వారా రాష్ట్రంలో సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ తోడ్పడుతుంది. ఇది, ఈ ప్రాజెక్ట్ కోసం రెండో విడత రుణం.

ద్వైపాక్షిక సహకారంలో భారతదేశం, జపాన్ 1958 నుంచి సుదీర్ఘమైన, ఫలవంతమైన చరిత్రను కలిగి ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాల్లో భారత్-జపాన్ మధ్య ఆర్థిక సహకారం వృద్ధి చెందుతోంది. ఇది, భారత్-జపాన్ మధ్య వ్యూహాత్మక, ప్రపంచ స్థాయి భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేస్తుంది, బలోపేతం చేస్తుంది.

910 మంది కార్పెంటర్లకు సర్టిఫికెట్లను అందించిన స్కిల్ ఇండియా

హైదరాబాద్, మార్చి 30:ఆత్మ నిర్భర్ భారత్‌కు ప్రతీకగా ఇండియా ఇప్పుడు తమ నూతన పార్లమెంట్ భవనం పట్ల గర్విస్తుంది. ప్రజాస్వామ్యానికి దేవాలయంగా కీర్తించబడుతున్న ప్రస్తుత భవనం త్వరలోనే 100 సంవత్సరాలు పూర్తి చేసుకోనుంది. ఈ కార్మికుల ప్రయత్నాలను గుర్తిస్తూ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత (ఎంఎస్‌డీఈ) నేతృత్వంలోని ఫర్నిచర్ అండ్ ఫిట్టింగ్ స్కిల్ కౌన్సిల్ (ఎఫ్ఎఫ్ఎస్‌సీ), ఎన్‌డీఎంసీ జ్యురిస్‌డిక్షన్, నార్సి గ్రూప్ భాగస్వామ్యంతో రికగ్నైజేషన్ ఆఫ్ ప్రయర్ లెర్నింగ్ (ఆర్‌పీఎల్) కింద 910 మంది కార్పెంటర్లకు శిక్షణ అందించడంతో పాటుగా సర్టిఫికెట్లను అందించింది.

ఈసందర్భంగా నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత (ఎంఎస్‌డీఈ) మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ డాక్టర్ కృష్ణ కుమార్ ద్వివేది మాట్లాడుతూ? భారతదేశపు మహోన్నత ప్రజాస్వామ్య వారసత్వానికి ప్రతీకగా పార్లమెంట్ భవనం నిలుస్తుందన్నారు. ఇది భారతదేశపు పరాక్రమం, గౌరవానికి నిదర్శనమన్నారు. మన కార్పెంటర్లకు అత్యుత్తమ శిక్షణ, లాంఛనంగా సర్టిఫికేషన్ అందించడం ద్వారా తగిన సాధికారిత అందించడంలో నేటి వేడుక ఓ ప్రతిష్టాత్మక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ శిక్షణ ద్వారా ఈ కార్పెంటర్లు దేశీయంగా మాత్రమే గాక అంతర్జాతీ య మార్కెట్‌లలో సైతం తమ సత్తా చాటగలదన్నారు. నర్సిగ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్, ఫర్నిచర్ అండ్ ఫిట్టింగ్స్ స్కిల్ కౌన్సిల్ ఛైర్మన్ నర్సి డీ కులారియా మాట్లాడుతూ? ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో భాగం కావడం తమ కార్పెంటర్ కమ్యూనిటీకి అత్యంత గౌరవమన్నారు. తమ సామర్థ్యం మేరకు తమ కార్మికులకు తగిన శిక్షణ అందించేందుకు చర్యలను తీసుకోవడంతో పాటుగా వారికి తగిన భద్రతను సైతం అందించడం ద్వారా నూతన పార్లమెంట్ భవంతికి అత్యాధునిక వసతులు కల్పించేందుకు కృషి చేశామన్నారు. స్వయంగా కార్పెంటర్‌ను అయిన తాను, నైపుణ్యాభివృద్ధి, సామర్థ్యం మెరుగు పరుచుకోవడంలో సర్టిఫికేషన్ విలువను గుర్త

రాజేంద్రనగర్ హరిహర క్షేత్రంలోఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

రాజేంద్రనగర్ మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాజేంద్రనగర్ హరిహర క్షేత్రంలో శ్రీరామ నవమి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి.అనంత చారి ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా అలంకరించి వేళ తాళాల మధ్య సీతా అమ్మవారిని కళ్యాణ వేదిక వద్దకు తీసుకు వెళ్లారు స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారుభక్తులు వేముల బాలకృష్ణ వసుంధర, పెండ్యాల వరుణ్ అపూర్వ దంపతులు కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, ,రెడ్డమ్మ, శశికళ, శివ, దీపిక, మహేశ్వరి తదితర భక్తులు పాల్గొన్నారు.

సాంప్రదాయ వైద్యాన్ని ప్రోత్సహించడానికి 25 దేశాలు కలిసి వచ్చాయి

న్యూఢిల్లీ, మార్చి 30:భారతదేశం 'ఎస్ సి ఓ' అధ్యక్షతన ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల గౌహతిలో జరిగిన జాతీయ ఆరోగ్య సదస్సుతో పాటు బి2బి కాన్ఫరెన్స్, ఎక్స్‌పో, సాంప్రదాయ వైద్యాన్ని ప్రోత్సహించడానికి 25 'ఎస్ సి ఓ' దేశాలను విజయవంతంగా ఒకచోట చేర్చింది, తద్వారా ఇది పర్యావరణ పరిరక్షణ, 'ఎస్ సి ఓ' దేశాలలో ఆరోగ్య భద్రత లక్ష్యాన్ని సాధించడానికి, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది,. ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. మయన్మార్ ఆరోగ్య మంత్రి డాక్టర్ తేట్ ఖైంగ్ విన్ , ఆరోగ్య శాఖ మాల్దీవుల డిప్యూటీ మంత్రి సఫియా మొహమ్మద్ సయీద్, ఆయుష్ డాక్టర్ ముంజ్‌పరా మహేంద్రభాయ్ వర్చువల్ మోడ్ ద్వారా సాంకేతిక సెషన్‌లలో చైనా, రష్యా, పాకిస్తాన్ పాల్గొనడం కూడా గమనార్హం. కాన్ఫరెన్స్, ఎక్స్‌పో కమ్ సమ్మిట్‌ను కేంద్ర ఆయుష్, ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ ప్రారంభించారు.

భారతదేశం 2017లో 'ఎస్ సి ఓ' పూర్తి సభ్య హోదాను పొందింది. 2023 సంవత్సరానికి 'ఎస్ సి ఓ' కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ స్టేట్ ప్రెసిడెన్సీని 17 సెప్టెంబర్ 2022న ఉజ్బెకిస్తాన్‌లోని సమర్‌కండ్‌లో స్వీకరించిన తర్వాత, భారతదేశం కొత్తదానికి చొరవ తీసుకుంటుందని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. సాంప్రదాయ వైద్యంపై ఎస్ సి ఓ నిపుణుల వర్కింగ్ గ్రూప్. దీని ప్రకారం, భారతదేశం ఎస్ సి ఓ ప్రెసిడెన్సీ సమయంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ సాంప్రదాయ వైద్యంపై వివిధ కార్యక్రమాలను చేపట్టింది, అనగా, సాంప్రదాయ వైద్య నిపుణులు, అభ్యాసకుల వర్చువల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది, సాంప్రదాయ వైద్యంపై మొదటి నిపుణుల వర్కింగ్ గ్రూప్ (ఈడబ్ల్యూజి) నిర్వహించారు. ఇందులో సంప్రదాయ వైద్యంపై ఈడబ్ల్యూజి ముసాయిదా నిబంధనలు నిపుణుల స్థాయిలో ఆమోదించారు. ఇతర సంబంధిత పరిపాలనా విధానాలకు మరింత లోబడి ఉంటుంది. చివరకు రాష్ట్రాల అధిపతుల సదస్సులో ఆమోదిస్తారు. ఈ నేపథ్యంలోనే గౌహతి ఎస్ సి ఓ, బి2బి కాన్ఫరెన్స్, ఎక్స్‌పో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.

ఎస్ సి ఓ బి2బి సదస్సులో భాగంగా, ఆయుష్ మంత్రిత్వ శాఖ మయన్మార్‌తో ఆయుర్వేదం, సాంప్రదాయ వైద్యంపై సహకారాన్ని చర్చించడానికి ద్వైపాక్షిక సమావేశాన్ని కూడా నిర్వహించింది. దీని కోసం ఆయుష్ మంత్రిత్వ శాఖ, భారతదేశం, మయన్మార్‌లోని ఆరోగ్య మంత్రిత్వ శాఖ మధ్య 29 ఆగస్టు 2016న సంతకం చేసుకున్నాయి. ఇది స్వయంచాలకంగా పొడిగించారు. ఇది 28 ఆగస్ట్ 2026 వరకు చెల్లుబాటు అవుతుంది. భారతదేశం తరఫున ఆయుష్, ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాలు మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ నాయకత్వం వహించారు. మయన్మార్ వైపు ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ మంత్రి, డాక్టర్ తేట్ ఖైంగ్ విన్ నేతృత్వం వహించారు.

ఈ కాన్ఫరెన్స్‌లో మొత్తం 214 మంది పాల్గొన్నారు, వీరిలో 16 ఎస్ సి ఓ దేశాల నుండి, 83 మంది అంతర్జాతీయ ప్రతినిధులు, 131 మంది భారతీయ ప్రతినిధులు. ఈ కార్యక్రమంలో మొత్తం 30 ప్రదర్శనలు జరిగాయి, వాటిలో 19 ఎస్ సి ఓ దేశాల నుండి వచ్చారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ, పరిశ్రమల నుండి ప్రెజెంటేషన్‌లతో సహా 11 ప్రెజెంటేషన్‌లు భారతదేశం నుండి అందించారు. ఈ సదస్సులో మొత్తం 11 సెషన్లు జరిగాయి. వివిధ చర్చలు/ ప్రెజెంటేషన్‌లు, వాణిజ్య కార్యకలాపాలు, ఏకకాలంలో జాతీయ ఆరోగ్య శిఖరాగ్ర సదస్సు/ఎక్స్‌పోలో ప్రతినిధులందరూ చురుగ్గా పాల్గొనడం ఒక గొప్ప విజయం.

పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎంపీ రవిచంద్ర దంపతులు

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 30 కళ్యాణ బ్రహ్మోత్సవంలో పాల్గొని (నేటి నిజం ప్రతినిధి) : రాజ్యసభ తిరిగి ఖమ్మం వస్తూ మార్గమధ్యంలో సభ్యులు వద్దిరాజు రవిచంద్ర- విజయ పాల్వంచ జగన్నాథపురంలో కొలువైన లక్ష్మీ పుణ్య దంపతులు పాల్వంచ పెద్దమ్మతల్లిని రవిచంద్ర-విజయలక్ష్మీ పెద్దమ్మతల్లిని దర్శించుకున్నారు. దంపతులు దర్శించుకుని ప్రత్యేక భద్రాద్రి శ్రీసీతారామ చంద్రస్వామి వారి పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణా ధికారిణి రజనీకుమారి ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ,వారి కుమారులు నిఖిల్ బాబు, నాగరాజు బాబులకు ఆత్మీయ స్వాగతం పలికి కండువాలతో సత్కరించారు.

వేడుకగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం

– హాజరైన ఎమ్మెల్సీ తాతామధు,మేయర్ నీరజ, మువ్వా,అట్లూరి

– అబ్బురపరిచిన విద్యార్థుల నృత్యాలు

ఖమ్మం,మార్చి 30: (నేటిని జం ప్రతినిధి): స్థానిక స్మార్ట్ కిడ్జ్ స్కూల్ 11వ వార్షికోత్సవం స్థానిక సప్తపది ఫంక్షన్ హాల్ లో ఆనందోత్సవాలతో జరిగింది. విద్యార్థులు సంప్రదాయ నృత్యంతో అతిథులకు, తల్లిదండ్రులకు స్వాగతం పలికారు. తొలుత అతిథులు ఎమ్మెల్సీ తాతా మధు, నగర మేయర్ పూనకొల్లు నీరజ, పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య, ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ సిహెచ్ ప్రశాంతి, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్యలు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పాఠశాల ప్రగతి నివేదికను అందించారు.ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ..గత 11 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన స్మార్ట్ కిడ్జ్ పాఠశాల తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహంతో జిల్లాలోనే ఒక ప్రత్యేక విద్యాసంస్థగా ఎదిగిందన్నారు. విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతికం, సైన్స్ ఎక్స్పో, సృజనాత్మక అంశాలు, పర్యదినాల నిర్వహణ, ఫీల్డ్ ట్రిప్స్ నిర్వహణ, స్కూల్ డే లు, సామాజిక సేవా కార్యక్రమాలు, హరితహారం తదితర విభాగాలలో విద్యార్థులను ఎదిగేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ..స్మార్ట్ కిడ్జ్ లో విద్యార్థులను ప్రత్యేక శైలితో తీర్చిదిద్దడం అభినందనీయమ న్నారు.విద్యార్థులు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.నగర మేయర్ పూనకొల్లు నీరజ మాట్లాడుతూ..నేటి బాలలే రేపటి పౌరులని బాల్యంలో నేర్చుకున్న విద్యా పునాదులతోనే రేపటి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు.అందుకే చిన్నారులు చదువుల పట్ల శ్రద్ధగా ఉండి ఎదగాలన్నారు. ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజమాన్యం పనితీరు అభినందనీయమన్నారు.వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ.. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకు ప్రముఖ స్థానం ఉందన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రోత్సహించాలన్నారు.సమాజంలో జరుగుతున్న విషయాలను తమ పిల్లలకు తెలియజేస్తూ వారిని సమాజంలో ఉన్నతంగా నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్య విషయంలో ఆహార పదార్థాల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య,పాఠశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.సభలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. సభానంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ,జానపద,గిరిజన,పాశ్చాత్య నృత్యాలు అందరిని ఉర్రూతలూగించాయి.

ఐఎస్ఐ గుర్తు లేని బొమ్మల కోసం 114 సోదా ఉ స్వాధీనత అపరేషన్లు

న్యూఢిల్లీ, మార్చి 30:కేంద్ర వినియోగదార్ల వ్యవహారాలు, ఆహారం ఉ ప్రజాపంపిణీల శాఖ సహాయ మంత్రి శ్రీ అశ్విని కుమార్ చౌబే లోక్‌సభలో ఒక ప్రశ్నకు రాతపూర్వక సమాధాన రూపంలో ఈ సమాచారాన్ని అందించారు. బొమ్మల నాణ్యత నియంత్రణ ఆదేశం 2020 అమల్లో భాగంగా, ఐఎస్ఐ గుర్తు లేని బొమ్మల విక్రయాలను అరికట్టడానికి 114 సోదా ఉ స్వాధీనత ఆపరేషన్లు నిర్వహించారు. దీనిద్వారా, 2021-22 సంవత్సరంలో మొత్తం 41,489 బొమ్మలు స్వాధీనం చేసుకున్నారు. 2022-2023 (23-03-2023 వరకు) బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) ప్రామాణిక ముద్రను దుర్వినియోగం చేసినందుకు రెండు సంస్థల నుంచి 4178 బొమ్మలు స్వాధీనం చేసుకున్నారు.

బీఐఎస్ చట్టం 2016లోని సెక్షన్ 16 ప్రకారం కేంద్ర వాణిజ్యం ఉ పరిశ్రమల మంత్రిత్వ శాఖ (డిపార్ట్‌మెంట్ ఫర్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్) జారీ చేసిన బొమ్మల (నాణ్యత నియంత్రణ) ఆదేశం 2020 ప్రకారం 1 జనవరి 2021 నుంచి బొమ్మల భద్రత తప్పనిసరి. భారతీయ ప్రమాణాలకు అనుగుణంగా బొమ్మలు ఉండటం, బీఐఎస్ నిబంధనలు 2018లోని షెడ్యూల్ -ఎఎలోని స్కీమ్-ఎ ప్రకారం, బీఐఎస్ లైసెన్స్‌ను నిర్ధరించే బీఐఎస్ ప్రామాణిక ముద్రను కలిగి ఉండటం తప్పనిసరి.

నాణ్యత నియంత్రణ ఆదేశం, బీఐఎస్ చట్టంలోని సెక్షన్ 17 ప్రకారం, ఐఎస్ఐ గుర్తు లేని బొమ్మలను తయారు చేయడం, దిగుమతి చేయడం, పంపిణీ చేయడం, విక్రయించడం, అద్దెకు లేదా లీజుకు ఇవ్వడం, నిల్వ చేయడం, అమ్మకానికి ప్రదర్శించడం వంటివి ఏ వ్యక్తి చేయకూడదు. బీఐఎస్ ఉత్పత్తి ధృవీకరణ పథకం, అంటే బీఐఎస్ నిబంధనలు 2018లోని షెడ్యూల్ ఎఎలోని స్కీమ్-ఎ కింద, సంబంధిత భారతీయ ప్రమాణాల ప్రకారం ఉత్పత్తిపై ప్రామాణిక గుర్తును ఉపయోగించడానికి తయారీ కేంద్రాలకు అనుమతి మంజూరు అవుతుంది. దీని ప్రకారం, భారతదేశానికి బొమ్మలను ఎగుమతి చేసే విదేశీ తయారీ కేంద్రాలు సహా బొమ్మల తయారీ కర్మాగారాలు ఆయా ఉత్పత్తుల భద్రత కోసం బీఐఎస్ లైసెన్స్ పొందవలసి ఉంటుంది.

కర్మాగారాల్లో, మార్కెట్‌లోనూ బీఐఎస్ నిఘా ఉంటుంది. ఈ కార్యక్రమం కింద, వినియోగదార్లకు అందుబాటులో ఉన్న ఐఎస్ఐ గుర్తు ఉన్న బొమ్మలు సురక్షితం, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధరించడానికి ఆయా బొమ్మల నమూనాలను కర్మాగారాలు, మార్కెట్ నుంచి స్వాధీనం చేసుకుని పరీక్ష కేంద్రాల్లో ల్యాబ్‌లలో పరీక్షిస్తుంది.

బిల్లుల వసూళ్లలో తేడాలు ..14 మంది విద్యుత్ అధికారులకు షోకాజ్ నోటీసులు

నాగర్ కర్నూల్ మార్చ్ 30 : విద్యుత్ బిల్లుల వసూళ్లలో తేడాలు రావడంతో 14 మంది విద్యుత్ అధికారులపై ఆ శాఖ ఉన్నతాధికారి షోకాజ్ నోటీసులుజారీ చేసిన ఘటన సంచలనం కలిగించింది. ఇంత పెద్ద సంఖ్యలో అధికారులకు షోకాజ్ నోటీసులు అందించడం ఇదే ప్రథమంగా భావిస్తున్నారు.నాగర్ కర్నూలుజిల్లా లోని నాలుగు డివిజన్ల పరిధిలో నెలకు రూ. 9.32 లక్షలు తేడా రావడాన్ని విజిలెన్స్ అధికారులుగుర్తించారు. ఈ విషయాన్ని ఎస్పీడీసీఎల్‌నుంచి వచ్చిన ఆదేశాల మేరకు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 9 మంది ఏఈఈలు, నలుగురు ఏడీఈలు, ఒక డీఈకి నోటీసులు అందజేశారు.

ఎండలు మండుతున్నాయి ఒంటిపూట బడులు నిర్వహించండి

-సీఎం జగన్‌కు టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ లేఖ

అమరావతి మార్చ్ 30: సీఎం జగన్‌కు టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ లేఖ రాశారు. ఎండలు మండుతున్నా ఒంటిపూట బడులు ఎందుకు నిర్వహించరని, ఉపాధ్యాయులపై కక్ష సాధింపు కోసం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా డతారా? అని ఎమ్మెల్యే సత్యప్రసాద్ ప్రశ్నించారు. అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం మార్చి మొదటి లేదా రెండో వారంలో ఒంటిపూట బడులు పెట్టడం దశాబ్దాలుగా అమలవుతోందన్నారు. ఒంటిపూట బడుల కోసం అడిగిన ఉపాధ్యాయులపై.. మంత్రి బొత్స ఆగ్రహించడం సిగ్గుచేటు అని ఎమ్మెల్యే సత్యప్రసాద్ మండిపడ్డారు. ఇటీవల తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ డిమాండ్ చేశారు. లక్షల్లో పెట్టుబడిన పెట్టిన రైతుల్ని వర్షాలు దెబ్బతీశాయని, నష్టపోయిన అన్నదాతలకు ప్రభుత్వం నుంచి కనీస సాయం అందకపోవటం బాధాకరమన్నారు. రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, రూ.4 వేల కోట్లతో ప్రకృతి విపత్తు నిధి ఏర్పాటు చేసామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రకాశం, బాపట్ల, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వరి, పత్తి, మిరప పంట రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, కృష్ణా జిల్లాలో ఉద్యాన పంటలు నీటమునిగాయని తెలిపారు.

ముగిసిన భారత్-ఆఫ్రికా సంయుక్త సైనిక విన్యాసాలు 'అఫిండెక్స్-23'

న్యూఢిల్లీ, మార్చి 30:భారత్-ఆఫ్రికా రెండో విడత సంయుక్త సైనిక విన్యాసం "ఆఫ్రికా-ఇండియా ఫీల్డ్ ట్రైనింగ్ ఎక్సర్‌సైజ్ ('అఫిండెక్స్-23')" ఈరోజు పూణేలోని బౌండ్‌లోని ఫారిన్ ట్రైనింగ్ నోడ్‌లో ముగిసింది. 'అఫిండెక్స్-23' 2023 మార్చి 16 నుండి 29 వరకు జరిగింది. 124 మంది ఇందులో పాల్గొన్నారు. ఆఫ్రికా ఖండంలోని మొత్తం 25 దేశాలు మరియు సిఖ్, మరాఠా మరియు మహార్ రెజిమెంట్‌లకు చెందిన భారతీయ దళాలు బహుళజాతి సైనిక విన్యాసంలో పాల్గొన్నాయి. ఆఫ్రికన్ ఆర్మీల చీఫ్‌లు మరియు ప్రతినిధులతో పాటు ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ మనోజ్ పాండే ఈ విన్యాసపు కాన్క్లేవ్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. యుఎన్ ఆదేశం ప్రకారం హ్యూమానిటేరియన్ మైన్ యాక్షన్ మరియు పీస్ కీపింగ్ ఆపరేషన్స్‌ను అమలు చేస్తున్నప్పుడు సానుకూల సైనిక సంబంధాలను నిర్మించడం, ఒకరికొకరు ఉత్తమ పద్ధతులను గ్రహించడం మరియు కలిసి పనిచేసే సామర్థ్యాన్ని ప్రోత్సహించడం ఈ సైనిక విన్యాసం లక్ష్యం. ఈ జాయింట్ ఎక్సర్‌సైజ్ సైన్యాలు వివిధ ప్రజా భద్రత సంక్షేమ కార్యకలాపాలను నిర్వహించటప్పుడు చేపట్టే పద్ధతులు మరియు వ్యూహాలను నేర్చుకునేందుకు మరియు అవలంబించడానికి వీలు కల్పిస్తుంది. ఇంకా ఈ వ్యాయామం శాంతి భద్రతల కార్యకలాపాలను చేపట్టేటప్పుడు ఎంగేజ్‌మెంట్‌ల నియమాలను సరిగ్గా అర్థం చేసుకోవడంలో బలగాలకు దోహదం చేస్తుంది. ఈ విన్యాస సమయంలో ఏర్పడిన బోన్‌హోమీ, ఎస్పిరిట్-డి-కార్ప్స్ మరియు సద్భావనలు పరస్పరం సంస్థ మరియు వివిధ కార్యకలాపాలను నిర్వహించే పద్ధతిని అర్థం చేసుకోవడం ద్వారా సైన్యాల మధ్య బంధాలను మరింత బలోపేతం చేయడంలో దోహదం చేస్తాయి. ఈ వ్యాయామం భవిష్యత్తులో భారత ఉ ఆఫ్రికన్ సైన్యాల మధ్య మరింత సహకారానికి దూతగా నిలుస్తుంది. ఈ సైనిక విన్యాసంలో భాగంగా 'మేక్ ఇన్ ఇండియా' కింద తయారు చేసిన 32 పరిశ్రమల నుండి 75 స్వదేశీ ఉత్పత్తులతో చేపట్టిన 'పరికరాల ప్రదర్శన' నిర్వహించబడింది. ఆఫ్రికన్ ఆర్మీ చీఫ్‌లు, చీఫ్‌ల ప్రతినిధులు మరియు ఆఫ్రికన్ దేశాల వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పప్పుధాన్యాల నిల్వల వెల్లడిని పర్యవేక్షించే ప్రయత్నాలను వేగవంతం చేసిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ, మార్చి 30:పెద్ద పప్పుధాన్యాల దిగుమతిదార్లు తమ వద్ద అందుబాటులో ఉన్న నిల్వలను క్రమం తప్పకుండా పారదర్శకంగా ప్రకటించాలని కేంద్ర వినియోగదార్ల వ్యవహారాల విభాగం కార్యదర్శి శ్రీ రోహిత్ కుమార్ సింగ్ ఆదేశించారు. దేశీయ విపణిలో పప్పుధాన్యాల లభ్యతలో అంతరాయం కలిగించే ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సూచించారు.

అదనపు కార్యదర్శి నిధి ఖరే నేతృత్వంలోని కమిటీ ఈ రోజు అన్ని రాష్ట్రాలు/యూటీలతో సమావేశమైంది. ఫాస్ లైసెన్సుదార్లు, ఏపీఎంసీ నమోదిత వ్యాపారులు, పప్పుధాన్యాల జీఎన్‌టీ నమోదిత వ్యాపారులు మొదలైనవారు సహా స్టాక్ డిక్లరేషన్ పోర్టల్‌లో నమోదిత సంస్థల సంఖ్యను పెంచడానికి అన్ని మార్గాల్లో ప్రయత్నించాలని అభ్యర్థించారు. ప్రకటించిన నిల్వలను మరోమారు నిర్ధరించుకోవడానికి, ప్రభుత్వ ఉ ప్రైవేట్ రంగాల గోదాము సేవల ప్రదాతల నుంచి సమాచారాన్ని తీసుకోవాలని రాష్ట్రాలకు సూచించారు. కస్టమ్స్ అధీనంలో ఉండే గిడ్డంగుల్లో ఉన్న దిగుమతి పప్పుల నిల్వలను పర్యవేక్షించాల్సిన అవసరాన్ని కూడా స్పష్టం చేశారు. వాటిని నౌకాశ్రయాల నుంచి సకాలంలో విడుదల చేసేలా చూసుకోవాలని అభ్యరించారు.

మిల్లర్లు, నిల్వదార్లు, వ్యాపారులు, దిగుమతిదార్లు మొదలైన వర్గాలు పప్పుధాన్యాల నిల్వలను బహిర్గతం చేసేలా పర్యవేక్షించే ప్రయత్నాలను కేంద్రం వేగవంతం చేసింది. కందిపప్పు ధరలను సాధారణీకరించడానికి, దేశీయ మార్కెట్‌లో కందిపప్పు లభ్యతను పెంచడానికి ఈ ప్రయత్నాలు చేస్తోంది.

దేశంలో పప్పుధాన్యాల లభ్యతను పెంచడానికి, ధరలను తగ్గించడానికి విలువ గొలుసులో ఉన్న అందరు వాటాదార్లతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర విభాగం యోచిస్తోంది.

నిల్వలను బహిర్గతం చేయడంలో పారదర్శకంగా వ్యవహరించేందుకు మనస్ఫూర్తిగా సహకరిస్తారని పప్పుధాన్యాల సంఘాలు, దిగుమతిదార్లు హామీ ఇచ్చారు.

భారత ఆర్థిక వృద్ధిలో బొగ్గు రంగం సహకారం కీలకం- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, మార్చి 30:వేగంగా అభివృద్ధి చెందుతున్న మన ఆర్థిక వ్యవస్థ అవసరాలను తీర్చడానికి భారతదేశ ఇంధన భద్రతను మరింతగా నిర్ధారించాలని రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ దేశంలోని బొగ్గు రంగాన్ని కోరారు. బొగ్గు మంత్రిత్వ శాఖ 7వ రౌండ్ వాణిజ్య బొగ్గు గనుల వేలం ప్రారంభోత్సవం మరియు 6వ రౌండ్ వేలంలో విజయవంతమైన బిడ్డర్‌లతో ఒప్పందాలపై సంతకాలు చేయడం కోసం ఈరోజు ఇక్కడ బొగ్గు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ బొగ్గు మంత్రిత్వ శాఖ విజయవంతమైన కృషిని అభినందించారు. దేశంలో బొగ్గు బ్లాకుల ఆన్‌లైన్ వేలం పూర్తిగా పారదర్శకంగా ఉంటుంది. ప్రస్తుత ప్రభుత్వం ప్రారంభించిన సంస్కరణలు భారతదేశాన్ని ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడి పెట్టే గమ్యస్థానంగా మార్చాయని ఆయన తెలిపారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బొగ్గు, గనులు ఉ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ.. 14% పెరుగుదలతో ఈ ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి రికార్డు స్థాయిలో 880 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని మరియు ఆఫ్ టేక్ 900 మిలియన్ టన్నులకు చేరుకునే అవకాశం ఉందని అన్నారు. బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రారంభించిన విభిన్న సంస్కరణలను స్పృశిస్తూ.. ప్రత్యేకంగా క్యాప్టివ్/వాణిజ్య గనుల నుండి బొగ్గు ఉత్పత్తి మొదటిసారిగా 100 మిలియన్ టన్నులు దాటిందని శ్రీ జోషి వెల్లడించారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా బొగ్గు రంగం పూర్తి స్థాయిలో సన్నద్ధమైందని మంత్రి తెలిపారు. 2025-2026 నాటికి థర్మల్ బొగ్గు ఉత్పత్తి మరియు ఎగుమతిని మరింత పెంచేందుకు అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. బొగ్గు గనుల వేలంలో మరింత చురుగ్గా పాల్గొనాలని ప్రైవేట్ రంగానికి పిలుపునిస్తూ, బొగ్గును ముందస్తుగా ఉత్పత్తి చేయడానికి మంత్రిత్వ శాఖ ఇచ్చిన ప్రోత్సాహకాలను శ్రీ జోషి హైలైట్ చేశారు.

ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన బొగ్గు, గనులు ఉ రైల్వేల శాఖ సహాయ మంత్రి శ్రీ రావుసాహెబ్ పాటిల్ దాన్వే..విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతోందని, ఆర్థిక వృద్ధికి మరింత ఊతమిచ్చేందుకు బొగ్గు రంగం పనితీరు చాలా కీలకమని సూచించారు.

ఈ కార్యక్రమంలో బొగ్గు కార్యదర్శి శ్రీ అమృత్ లాల్ మీనా మరియు అదనపు కార్యదర్శి ఉ నామినేటెడ్ అథారిటీ శ్రీ ఎం నాగరాజు ప్రసంగిస్తూ స్థిరమైన బొగ్గు ఉత్పత్తిని నిర్ధారించడానికి మంత్రిత్వ శాఖ చేపట్టిన విభిన్న కార్యక్రమాలను హైలైట్ చేశారు. వాణిజ్య వేలం పోటీ, మూలధన పెట్టుబడి, అత్యాధునిక సాంకేతికత వినియోగం మరియు మెరుగైన భాగస్వామ్యం చుట్టూ కేంద్రీకృతమై ఉంది.

బొగ్గు మంత్రిత్వ శాఖ ఈరోజు 7వ రౌండ్ వాణిజ్య బొగ్గు గనుల వేలం ప్రక్రియను ప్రారంభించింది. మొత్తం 106 బొగ్గు బ్లాకులు ఆఫర్‌లో ఉన్నాయి.ఇవి సిఎంఎస్‌పి చట్టం మరియు ఎంఎండీఆర్ చట్టం ప్రకారం బొగ్గు గనుల మిశ్రమం అందించబడిన గనులు. ఈ 106 బొగ్గు గనులలో 101 గనులు సిఎంఎస్‌పి/ఎంఎండీఆర్ చట్టం కింద 17/7వ విడత కింద వేలం వేయబడుతున్నాయి. సిఎంఎస్‌పి/ఎంఎండీఆర్ చట్టం ప్రకారం 16వ/6వ విడతలో 2వ ప్రయత్నం కింద 5 బొగ్గు గనులు అందించబడుతున్నాయి. 17వ/7వ విడత కింద అందించబడుతున్న 101 బొగ్గు గనులలో 32 కొత్త బొగ్గు గనులు మరియు 69 గనులు మునుపటి విడతల నుండి రోల్ ఓవర్ చేయబడుతున్నాయి.వీటితో పాటు సిఎంఎస్‌పి/ఎంఎండీఆర్ చట్టం కింద 16వ/6వ విడతలో 2వ ప్రయత్నంలో ఐదు బొగ్గు గనులు కూడా ప్రారంభించబడుతున్నాయి. ఇక్కడ మొదటి ప్రయత్నంలో ఒకే బిడ్లు వచ్చాయి.

వేలం వేయబడుతున్న గనులు జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, తమిళనాడు మరియు బీహార్ వంటి బొగ్గు/లిగ్నైట్ బేరింగ్ రాష్ట్రాలలో విస్తరించి ఉన్నాయి.

6వ రౌండ్ వాణిజ్య బొగ్గు గనుల వేలం కింద వేలం వేయబడిన 29 బొగ్గు గనులకు మంత్రిత్వ శాఖ ఒప్పందాలపై సంతకం చేసింది. 29 బొగ్గు గనుల సంచిత పిఆర్‌సి 74 ఎంటిపిఏ. ఈ గనుల కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత ఈ బొగ్గు గనుల పిఆర్‌సి ప్రకారం వార్షిక ఆదాయం రూ.14,497 కోట్లుగా లెక్కించబడ్డాయి. అలాగే సుమారు లక్ష మందికి ఉపాధి లభిస్తుంది.

టెండర్ డాక్యుమెంట్ అమ్మకం ప్రారంభం ఈరోజు అనగా మార్చి 29, 2023 నుండి ప్రారంభమవుతుంది. గనుల వివరాలు, వేలం నిబంధనలు, టైమ్‌లైన్‌లు మొదలైనవాటిని ఎంఎస్‌టిసీ వేలం ప్లాట్‌ఫారమ్‌లో పొంద

జగదభిరామ 'శ్రీ రామ"

చైత్ర శుక్ల నవమినాడు పునర్వసు నక్షత్రయుక్త కర్కాటకలగ్నంలో సూర్య, గురు, శుక్ర, అంగారక, శని గ్రహాలూ ఉచ్చ స్థానంలో ఉన్నశుభసమయంలో బృహస్పతి చంద్రుడు కలిసిన ముహూర్త బలంలో సర్వలోకనాధుడైన శ్రీమహావిష్ణువు దశ అవతారాల్లో 7వ అవతారంగా త్రేతా యుగంలో శ్రీరాముడుగా జన్మించి లోకోద్ధరణకై పాటు పడి దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కావించి ప్రజలకు శాంతి సౌఖ్యాలు అందించిన అవతార పురుషుడు శ్రీరామచంద్రుని 'శ్రీరామనవమి' పండుగ సందర్భంగా స్తుతిస్తూ ...

శ్లో. శ్రీ రాఘవం దశరధాత్మజ మప్రమేయం,
సీతాపతిం రఘుకులాన్మయ రత్నదీపం!
ఆజానుబాహు మరవింద దళాయతాక్షం,
రామం నిశాచర వినాశకరం నమామి!

శ్లో.ఆపదా మప హర్తారం దాతారం సర్వసంపదాం,
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహం.

శ్రీరామ నవమి పండుగ ప్రాశస్త్యం :

శ్రీరాముడు త్రేతాయుగంలో వసంతఋతువు, చైత్ర మాసం, శుక్ల పక్షం, శుద్ధ నవమి, ఆ మహనీయుని జన్మదినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. శ్రీరాముడు పితృవాక్యమును పాలించుట కొరకు, పదునాలుగు సంవత్సరములు అరణ్యవాసము, రావణ సంహారము తరువాత శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనా శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగినది అంటారు. 'శ్రీరామ నవమి' సీతారామకళ్యాణం చూసేందుకు భద్రాద్రికి వెళ్ళడానికి అందరికి సాధ్యపడని విషయం విదితమే. ఎవరికీ వారు ఆనవాయితీ ప్రామాణికముగా శ్రీ సీతారాముల కళ్యాణం జరుపుకోవడానికి ముందుగా ఇంటిల్లిపాది తలంటుకుని పట్టు వస్త్రాలు ధరించడం గుమ్మాలను మామిడి తోరణాలతోను, వాకిటముందు రంగు రంగు ముగ్గులతో అలంకరించుకుని, ఇంటిలో పూజామందిరానికి కావలసిన వస్తువులను సిద్ధపరచుకోవాలి. తదనంతరం ఇంటిల్లపాది వారి స్తోమతకు తగినట్లుగా నూతన వస్త్రాలను ధరించి, పూజా మందిరంలో శ్రీరాముని పట్టాభిషేకం చిత్రపటంను, పూల దండలతో అలంకరించిన పిదప భద్రాద్రిలో జరుగుతున్న శ్రీ సీతారాముల కళ్యాణం రేడియోలో వింటూ కొందరూ, టి.వి.లలో తిలకిస్తూ ఇంకొందరు శ్రీ సీతారాముల కళ్యాణం జరుపుకుంటుంటారు. ఇక ప్రతి వీధి వీధిలో ఉన్న దేవాలయాలు శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవాలను వారంరోజుల పాటు నిర్వహించేందుకు ఆలయాలను పందిళ్ళు వేసి, పువ్వులతోనూ, మామిడి తోరణాలతో, విద్యుత్ దీపాలంకరణతోనూ, సర్వంగా సుందరంగా అలంకరించి కళ్యాణ వేడుకలు ఘనంగా జరుపుతుంటారు. ఈ భూమండలం మీద పర్వతాలు నిలిచి ఉన్నంత కాలం, నదులు, ప్రహిస్తున్నంత కాలం విపత్తు సంభవించిన ప్రతిసారి భగవంతుడు అవతారపురుషుడుగా జన్మించి సమస్త మానవాళికి ఆపత్ భాంధవుడై ఆదుకుంటున్న శ్రీమహావిష్ణువు శ్రీ రాముని గా అవతారమెత్తిన శ్రీరామచంద్రుడు, దశకంఠుడైన రావణుని సంహరించడానికై ఎత్తిన అవతారం. రావణుడు బ్రహ్మ వద్ద వరాలు పొంది దేవతలను జయించి మునులను వేధించేవాడు. బ్రహ్మ నుండి దేవ గంధర్వ యక్ష రాక్షసుల వల్ల మరణం లేకుండా వరాలు పొంది బల గర్వంతో యదేచ్ఛగా ఋషులను, సర్వ మానవాళిని హింసిస్తూ, లోక కంఠకుడై విధ్వంసం సృష్టించుచున్న సమయంలో దేవతల ప్రార్థనలు మన్నించిన, శ్రీ మహా విష్ణువు రావణునుని సంహరించడానికి నరుడై శ్రీ రాముని గా అవతారమెత్తి, ఆదిశేషుడు లక్ష్మణునిగా, శంఖ చక్రములు భరత శత్రుఘ్నులుగా అవతరించారు. శ్రీమహాలక్ష్మి సీతగా, శ్రీ మహావిష్ణువు శ్రీరాముడిగా దుష్టశిక్షణ, శిష్టరక్షణ కావించారు, ఆ సందర్భమే శ్రీరామ నవమి. హిందూ పండుగలలో అత్యంత పవిత్రమైన పండుగగా, శ్రీరామ నవమి ఈ ఏడాది మార్చి, 30వ తేది గురువారం జరుపుకునే శుభసమయం. ప్రపంచ వ్యాప్తంగాను, భారతదేశంలోను హిందువులందరూ శ్రీరామచంద్రుని పట్ల భక్తిభావంతో శ్రీరామ నవమి పండుగ జరుపుకుంటారు. శ్రీ సీతారాముల కళ్యాణం జరుపుకోవడానికి ఆలయాలను పువ్వులు మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి, శ్రీరాముని దర్శనార్థం వచ్చే భక్తులకు సౌకర్యాలను కల్పించేందుకు చలువ పందిళ్లు వేసి సిద్ధపరుస్తుంటారు. ఉత్తర భారత దేశంలో వేలాదిమంది భక్తులు ప్రపంచం నలుమూలల నుండి తరలి వచ్చి, పవిత్రమైన సరయు నదిలో స్నానమాచరించిన పిదప రామజన్మ భూమి అయోధ్యలోని రామ మందిరాన్ని సందర్శించి ముక్తి పొందుతారు. దక్షిణ భారత దేశం తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని ఒంటిమిట్ట కోదండ రామస్వామి దేవాలయం, తమిళనాడులోని రామేశ్వరం, (బీహార్‌లోని మిథిలా ప్రాంతంలో సీతాదేవి జన్మించిందని). అక్కడి జానకి మందిరంలో శ్రీరామనవమిని ఉత్సవాన్ని జరుపుకుంటారు.

శ్రీరాముని అవతార ప్రాశస్త్యం:

నాడు త్రేతాయుగములో రామావతారం సీతారాములచరిత్ర, ఏ యుగంలోనైనా భగవంతుడు అవతార పురుషుడుగా జన్మించి మానవజన్మకు ఉన్న ఔన్నత్యాన్ని పునరుద్ధరించడానికి, అన్ని జన్మలలో మానవజన్మ గొప్పదనీ, అంతటి మహోన్నత జన్మ పొందిన మానవులు ఆదర్శవంతంగా ఎలా ఉండాలో, రామాయణ గ్రంధంలో తెలుపబడింది. జన్మనిచ్చిన తల్లి తండ్రికీ కుమారులకు, అన్నదమ్ములకు, భార్యాభర్తలకు, అనుబంధాలనూ ఇంకా పాలితులకు, ప్రజలకు గల సంబంధాలను తెలియపరిచేది శ్రీ రామచంద్రుని వ్యక్తిత్వం, యావత్ మానవాళికి మార్గ నిర్దేశంగా, రామాయణంలో చూపినంత గొప్పగా మరే గ్రంధంలో చూపలేదన్నది వాస్తవం. సమర్ధవంతంగా పాలకులు నడిపిన రాజ్యాన్ని, రామరాజ్యంగా అభివర్ణిస్తూ ఉంటారు. నేడు కలియుగంలో మానవ సంబంధాల మృగ్యమైన నేపధ్యం. నేటి సమాజంలో అనుబంధాలకు తావులేదు. ఇక పాలకులకు అధికారం చేజిక్కితే అంతటా అవినీతి, బందుప్రీతి, అక్రమాలు, ప్రజా శ్రేయస్సు కాంక్షించే పాలకులు కనపడరు. సమాజములో అధికారం కోసం కన్నతండ్రిని సైతం మట్టుపెట్టే కుసంస్కృతి. సభ్య సమాజం తలదించుకునే విధముగా నేటికీ స్త్రీని వినోద, విలాస వస్తువుగా భావించే నైజం. ఇక ప్రకృతి సిద్ధంగా లభించిన పంచభూతాలైన భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశం సృష్టిలో జన్మించిన సకల జీవులకు పంచభూతాలపై అనుభవించే అధికారం, ఆధారం అన్న మాటను మరిచిపోయిన మానవుడు. సకల జీవ రాశులకు ఈ చరాచర సృష్టిలో భాగం ఉందన్న జ్ఞానానికి తిలోదకాలు. ఆధునీకరణ పేరుతో నదులు, సముద్ర జలాల్ని, భూమి పొరాళ అంచుల వరకు త్రవ్వుకుంటూ అడవులను నరుకుతూ పోతూ, వాటి స్థానములో ఆకాశ హర్మ్యాలు, కాంక్రీట్ బిల్డింగ్‌లు, ఎక్కడ చూసినా ఆకాశాన్ని అంటే సెల్ టవర్లు, వికృతకేళికి పరాకాష్టగా, బక్షకులకు బోజ్యంగా జంతువులను చంపి ఆహారముగా భుజించటం, ఇంకా సృష్టి వినాశనానికి అనేకానేక క్రొత్త పుంతలు తొక్కుతూ, చంద్ర మండలానికి సైతం రహదారి వేస్తుంటే, మానవుడు అన్నీ తానే, అంతా నేనే అనే ఆధిపత్యముతో స్వార్థంతో ఉంటే ఇక పశపక్ష్యాదులకు జీవించే స్థావరం ఏది? ఈ విధంగా పర్యావరణం మొత్తం రోజు రోజుకు దిగజారి సమాజం నడుస్తున్న తీరు, ఈ దుస్థితికి కారణమేమో అని సర్వత్రా అందోళనకరం. మూడు సంవత్సరాలుగా కరోనా మహమ్మారి విడతల వారిగా ప్రపంచ వ్యాప్తంగా స్వైర విహారము చేస్తూ జన జీవితాల్ని అస్తవ్యస్తం చేస్తూనే ఉందన్న విషయాన్ని ఈ ఆధునిక మానవుడు గ్రహించాలి శ్రీరామా. మేం చేసిన తప్పిదాలను మన్నించి, కరుణించు శ్రీరామా. శ్రీరామ నవమి శుభవేళ... ఆనాడు రాక్షస సంహారం చేసిన చందాన ఈ భువిపై కరాళ నృత్యం చేస్తోన్న కరోనా మహమ్మారి నుండి మానవాళిని రక్షించమని శ్రీరామచంద్రున్ని వేడుకుందాము. భక్తి ప్రపత్తులతో శ్రీరామున్ని సేవిద్దాం.

శ్రీ సీతారాముల కళ్యాణం :

శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈ చైత్ర శుద్ధ నవమి నాడు జరిగినట్లుగాను, ఆ రోజునే సీతారామ కళ్యాణ మహోత్సవంగా నిర్వహించడం సంప్రదాయంగా, తెలంగాణాలోగల భద్రాచలమందు సీతారామకళ్యాణ ఉత్సవాన్ని వైభవోపేతంగా జరుపుతారు. జీలకర్ర బెల్లం మంగళసూత్రం కట్టడం, తలంబ్రాల పోసుకోవడం... ఇలా ఈనాటి తెలుగింట జరిగే వివాహంలాగానే సీతారాముల కళ్యాణం జరుగుతుంది. ఆ సీతారామ కళ్యాణంతో లోకమంతా సుభిక్షంగా ఉంటుందని ప్రతీతి. ఆ రోజున జరిపే సీతారామ కళ్యాణం కనులార చూసి తరించాలని లక్షలాదిగా ప్రజలు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రాంతాలవారే కాకుండా దేశ విదేశాలనుండి భద్రాచలం సీతా రాముల కళ్యాణం తిలకించడానికి తరలి వెళ్తుంటారు. తెలంగాణా ముఖ్యమంత్రి అధికారికంగా సీతారాములకు నూతన వస్త్రాలతో, ముత్యాల తలంబ్రాలను తలమీద పెట్టుకుని తీసుకుని వెళ్ళడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ఆ నాటి నుండి ఆ సాంప్రదాయం నేటికి కొనసాతున్నదం ముదావహం.

శ్రీరామనవమి పూజ ప్రసాదం ఔన్నత్యం :

ప్రపంచంలో ఉన్న హిందువులు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల వారు ప్రతి ఇంటిలోనూ భార్యాభర్తలు పీటలమీద ఆశీనులై భద్రాద్రిలో జరుగు సీతారాముల కళ్యాణం (రేడియా మరియు టీవీల్లో జరుగుతున్నట్టి ప్రత్యక్ష ప్రసారాన్ని అనుసరిస్తూ) శ్రీ సీతారామ కళ్యాణం తిలకిస్తూ శ్రీరామనవమి పండుగ జరుపుకుందాం. శ్రీ సీతారాముల కృపా కటాక్షానికి పాత్రులమౌదాం. తదుపరి నైవైద్యంగా బెల్లం కలిపిన పానకం, అందులో వారి వారి ఆనవాయితీనీ బట్టి మిరియాలు, జీలకర్ర, యాలుకులు కలుపుతుంటారు. ఇంకా చలువ కలిగేందుకు, బెల్లంతో కలిపిన చలిమిడి మరియు పెసర వడపప్పు నైవైద్యంగా సమర్పించిన అనంతరం కళ్యాణానికి వచ్చిన భక్తులకు ప్రసాదంగా అందిస్తారు. వీటిని భక్తులు సేవించడం ద్వారా ఇందులో నిక్షిప్తమై ఉన్న ఔషధ గుణాలు శరీరానికి ఎంతో మేలు జరుగుతుందంటారు ఆయుర్వేద వైద్య నిపుణులు. కనుక శ్రీరాముని పూజానంతరం ప్రసాదం భక్తితో సేవిద్దాం.

జై శ్రీరామ్
సర్వేజనాః సుఖినో భవంతు.

-శారద శృంగేరి
9490261119

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి సవాల్

- బస్టాండ్ సెంటర్‌లో కుర్చీ వేసుకుని కూర్చొన్న చంద్రశేఖర్ రెడ్డి

-మేకపాటి రాకతో ఉదయగిరి పట్టణంలో ఉద్రిక్తత

నెల్లూరు మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి సవాల్ చేశారు. ఉదయగిరికి వస్తే తరిమి కొడతామన్న వాళ్లు రావాలని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బస్టాండ్ సెంటర్?లో కుర్చీ వేసుకుని చంద్రశేఖర్ రెడ్డి కూర్చొని సవాల్ చేశారు. మేకపాటి రాకతో ఉదయగిరి పట్టణంలో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు బస్టాండ్ సెంటర్‌కు పరుగులు తీశారు. నిన్న మేకపాటికి వ్యతిరేక వర్గీయులు వార్నింగ్ ఇచ్చారు.

వైసీపీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ పై వైసీపీ బహిష్కృత ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. నోరు ఉంది కదా అని ఇష్టమొచ్చినట్టు మాట్లాడవద్దని అనిల్‌ను హెచ్చరించారు. పెద్దపెద్ద వాళ్లని తానూ తరిమినోడినేనని.. కేవలం అనిల్‌కు నోరుందనే మంత్రి పదవి ఇచ్చారన్నారు. సిటీలో అనిల్ గెలుస్తాడని అనే వారే లేరని మేకపాటి ఎద్దేవా చేశారు. తాను నాలుగు సార్లు ఎమ్మెల్యేనని.. గత ఎన్నికల్లో 35 వేలు మెజార్టీ తెచ్చుకున్నానన్నారు. సింగిల్ డిజిట్‌తో గెలిచినోడివి అంటూ అనిల్‌కు చురకలు అంటించారు. రాబోయే ఎన్నికల్లో తాను గెలుస్తానని.. రామనారాయణరెడ్డి నూటికి నూరు శాతం, కోటంరెడ్డి నూటొక్క శాతం గెలుస్తారని స్పష్టం చేశారు. అనిల్‌కి అస్సలు టిక్కెట్టే ఇవ్వరంటున్నారని ముందు అది చూసుకోవాలంటూ సూచనలు చేశారు. నేను గెలవకపోతే రాజకీయాలు వదిలేస్తా... నువ్వు గెలవకుంటే రాజకీయాలు వదిలేస్తావా?అని మేకపాటి హెచ్చరించారు.

ప్రాథమిక పరిశుభ్రతపై పిల్లలకు వర్క్ షాప్

-సెసేమ్ ఇండియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సోనాలి ఖాన్

హైదరాబాద్ మార్చి30 :రోగాల బారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు ప్రాథమిక పరిశుభ్రతను పాటించాలని సెసేమ్ ఇండియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సోనాలి ఖాన్ సుచంచారు. సెసేమ్ వర్క్‌షాప్-ఇండియా, సెసేమ్ వర్క్‌షాప్ యొక్క భారతీయ విభాగం, అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన నాన్ ప్రాఫిట్ మీడియా మరియు ఎడ్యుకేషనల్ ఆర్గనైజేషన్, హైజీన్ అండ్ బిహేవియర్ చేంజ్ కోయలిషన్ (ఊఃఅఅ)తో కలిసి ప్రజలలో "చేతి పరిశుభ్రత మరియు వ్యాధుల నివారణ" గురించి అవగాహన కల్పించడానికి ఈ వర్క్ షాప్ ను నిర్వహించారు. "తినే ముందు మరియు టాయిలెట్ ఉపయోగించిన తర్వాత మీ చేతులను సబ్బుతో శుభ్రంగా కడగడం మర్చిపోవద్దు." "పిల్లలు మరియు కుటుంబాలలో పరిశుభ్రత జ్ఞానం, వైఖరులు మరియు అభ్యాసాలను ప్రోత్సహించడం, అభివృద్ధి అవసరాలను తీర్చడం మా లక్ష్యం అన్నారు ఈ విషయం మనందరికీ చిన్నప్పటి నుంచి నేర్పుతున్నదే ఐనప్పటికీ ఆూఎఎఆ-19 మహమ్మారి ప్రారంభంతో, అంటు వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి ఈ ప్రాణాలను రక్షించే అలవాటును సాధారణ జీవితంలో ఒక భాగంగా చేసుకోవడం మరింత ముఖ్యమైనదిగా మారిందని పేర్కొన్నారు.. కాబట్టి, సెసేమ్ ఇండియా వర్క్‌షాప్‌లోని ప్రముఖ ముప్పెట్స్ ఎల్మో మరియు చమ్మీలు పిల్లలకు తమ సరదా చర్యలతో వినోదాన్ని పంచుతూ చేతులు శుభ్రంగా ఉంచుకోవడం యొక్క ప్రాముఖ్యత ను గురించి ఈ వర్క్ షాప్ లో నేర్పిస్తున్నారు.ఐూ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) అంచనా ప్రకారం, డయేరియా యొక్క మూడు కేసులలో ఒకటి మరియు శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల యొక్క ఐదు కేసులలో ఒకటి చేతులు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా నిరోధించవచ్చు. ఇంత జరుగుతున్నా పెద్ద సంఖ్యలో ప్రజలు చేతుల పరిశుభ్రతపై శ్రద్ధ చూపడం లేదు. ఒక అంచనా ప్రకారం, సబ్బు మరియు మంచి నీటి లభ్యత ఉన్న అభివృద్ధి చెందిన దేశాలలో కూడా, 50 శాతం కంటే ఎక్కువ మంది ప్రజలు సబ్బుతో చేతులు కడుక్కోవడం లేదు.

బహుళ-మీడియా ప్రచారం. ఊఃఅఅ అనేది యూనిలీవర్ మరియు బ్రిటిష్ ప్రభుత్వ విదేశీ, కామన్వెల్త్ మరియు డెవలప్‌మెంట్ ఆఫీస్ (ఈఅఆూ) మధ్య సహకారం, ఇది ప్రజలలో మంచి పరిశుభ్రత సంబంధిత అలవాట్లను పెంపొందించడంపై దృష్టి పెడుతుంది.

ఈ మల్టీమీడియా ప్రచారంలో భాగంగా, సెసేమ్ వర్క్‌షాప్ ఇండియా హిందీ, మరాఠీ, తెలుగు మరియు తమిళ భాషలలో వీడియోలు, పోస్టర్‌లతో సహా "చేతి పరిశుభ్రత మరియు వ్యాధి నివారణ చర్యలు" గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి సరళమైన, ఇంకా ఆకర్షణీయమైన ఆన్‌లైన్ కంటెంట్‌ను అందించింది. డిజిటల్ గేమ్స్ మరియు ఇ-బుక్స్. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ మరియు రేడియో వంటి సోషల్ మీడియా సైట్‌ల ద్వారా, అలాగే కమ్యూనిటీలతో ప్రత్యక్ష పరిచయం ద్వారా ఈ మెటీరియల్స్ కుటుంబాలకు అందించబడుతున్నాయి

యువత చెడు వ్యసనాలకి దూరంగా ఉండాలి

- జాతీయ యువజన పురస్కార గ్రహీత కొండా రవి

రాజన్న సిరిసిల్ల, మార్చి 30: (నేటినిజం ప్రతినిధి): యువత చెడు వ్యసనాలకి దూరంగా ఉండి మంచి నడవడికలను పెంపొందించు కావాల్సిన ఆవశ్యకత ఉందని జాతీయ యువజన పురస్కార గ్రహీత కొండా రవి పేర్కొన్నారు. సిరిసిల్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అగ్రహారం వారు మారుపాక గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం ఆరవ రోజు కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకి దూరంగా ఉండి మంచి అలవాట్లని అలవర్చుకొని మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. యువత మానసిక ఉద్వేగాలు, ఆదేశాలను అదుపులో ఉంచినప్పుడే విజయాలను సాధించడం సాధ్యమవుతాయని పేర్కొన్నారు.

కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టరు తిరుకోవెల శ్రీనివాస్ ఆధ్వర్యాన యూనిట్ - 1 (బాలురు) వాలంటీర్లు మరియు డాక్టర్ రమాదేవి ఆధ్వర్యంలో యూనిట్ - 2 (బాలికలు) మారుపాక గ్రామంలో యువతకి ఉపాధి సర్వేని కొనసాగించారు. తదుపరి మారుపాక గ్రామ రామాలయం వద్ద అన్న దాన కార్య క్రమంలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తమ సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా జాతీయ సేవా పథకం ఉత్తమ వాలంటీర్ అవార్డు గ్రహీతలు ఆంజనేయులు, నవీన్, కళాశాల అధ్యాపకులు వై.నారాయణ, దీపిక మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మేకల మల్లిబాబు

ఖమ్మం,మార్చి 30: (నేటినిజం ప్రతినిధి): కామేపల్లి పంచాయతీ పరిధిలోని గోపాలపురం ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పిఎస్ఆర్ యూత్,ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు డిసిసిబి డైరెక్టర్,మాజీ జెడ్పిటిసి సభ్యులు మేకల మల్లిబాబు యాదవ్ గురువారం ప్రారంభించారు.నవమి వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు.వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించినందుకు ఉత్సవ కమిటీకి మల్లి బాబు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీకి చెందిన భూక్య సుమన్ నాయక్, అజ్మీర కుమార్, భూక్య శంకర్, లావుడియా వీరయ్య, విజయ, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.అదే విధంగా మల్లి బాబు యాదవ్ పండితాపురంలో కన్నుల పండుగగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్వాహకులు దుర్గమ్మ, గుంటుపల్లి వెంకటరావు, బొగ్గారపు వెంకటేశ్వర్లు, మేకల మల్లికార్జునరావు, భూక్య నాగేంద్రబాబు నాయక్, పాటిబండ్ల ప్రసాద్, జన్నారపు లింగయ్య, దేరంగుల తిరపయ్య, బి.అనురాధ, జక్కంపూడి వెంకటేశ్వర్లు, కొమ్మిని పుల్లమ్మ, బత్తుల రాంబాబు, అర్వ లాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విప్యత్ ప్రతిభావంతుల నైపుణ్యాభివృద్ధి కోసం తమ విద్యా భాగస్వామ్యాలను బలోపేతం చేసిన క్యాప్‌జెమినీ ఇంజినీరింగ్

హైదరాబాద్, మార్చి 30: క్యాప్‌జెమినీ యొక్క ఇంజినీరింగ్ మరియు ఆర్ అండ్ డీ సర్వీసెస్ సంస్థ, భారతదేశ వ్యాప్తంగా 33 అగ్రగామి ఇనిస్టిట్యూట్‌లతో భాగస్వామ్యం చేసుకుని విద్యార్థులు సంబంధిత నైపుణ్యాలతో భవిష్యత్‌కు సిద్ధంగా ఉండేటట్లు తీర్చిదిద్దనుంది. 2022 వరకూ 57 ఎంఓయులను చేసుకుని పీఎల్ఎం (ప్రొడక్ట్ లైఫ్‌సైకిల్ మేనేజ్‌మెంట్), ఇంజినీరింగ్ ఆటోమేషన్, మోడల్ ఆధారిత సిస్టమ్ ఇంజినీరింగ్ (ఎంబీఎస్ఈ), ఇండస్ట్రీ 4.0, 5జీ, ఎంబీడెడ్ సాఫ్ట్‌వేర్, వీఎల్ఎస్, నెట్‌వర్కింగ్ మొదలైన వాటిలో నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుంది. విద్యా సంస్థలతో ఈ భాగస్వామ్యం ద్వారా అత్యంత ప్రతిభావంతులను తీర్చిదిద్దడంతో పాటుగా పరిశ్రమ డిమాండ్‌ను తీర్చడం చేయనుంది.

ఈ ఎంఓయులలో భాగంగా క్యాప్‌జెమిని ల్యాబ్ ఆధారిత ఎంఓయు మోడల్‌ను అభివృద్ధి చేసింది. ఇది నిర్మాణాత్మక పారిశ్రామిక విధానం అనుసరిస్తుంది. దీనిలో ఇనిస్టిట్యూట్‌ను దాని ఎన్ఐఆర్ఎఫ్/న్యాక్ ర్యాకింగ్, అటానమస్ స్థితి, తీసుకునే విద్యార్థుల నాణ్యత తదితర అంశాలను పరిశీలించడమూ భాగంగా ఉంటుంది. అంతేకాదు, గుర్తించబడిన నైపుణ్యాల కోసం ఒక ల్యాబ్‌ను సైతం ఈ ఎంఓయు ద్వారా ఏర్పాటు చేయబడింది. నైపుణ్య అవశ్యకతను విద్యార్థులకు తెలపడంతో పాటుగా సంబంధిత యూనివర్శిటీల ఆమోదంతో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కొత్త అంశాలతో కూడిన పాఠ్యాంశాలూ అందించబడతాయి. చివరకు , క్యాప్‌జెమిని నుంచి మెంటార్‌లను కేటాయించడం, ఫ్యాకల్టీకి శిక్షణ ఇవ్వడం, పరిశ్రమలో అత్యుత్తమ అభ్యాసాలను అందించడం, హ్యాకథాన్‌లను నిర్వహించడం, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లను అందించడం, గెస్ట్ లెక్చర్స్ నిర్వహించడం మరియు నిరంతర అభివృద్ధిని నిర్ధారించడం ద్వారా ల్యాబ్ సమర్థవంతంగా నిర్వహించబడుతుంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్య మోడల్, స్టేక్‌హోల్డర్స్ అందరికీ ప్రయోజనం కల్పిస్తుంది. ఇనిస్టిట్యూట్‌లు స్టూడెంట్ ప్లేస్‌మెంట్‌ల పరంగా వృద్ధిని చూస్తే, పరిశ్రమ మాత్రం ఇండస్ట్రీ రెడీ టాలెంట్‌ను పొందగలుగుతుంది.

మొక్కజొన్న పంటలను పరిశీలించిన అదనపు కలెక్టర్

-మొక్కజొన్న పంటలను పరిశీలించిన అదనపు కలెక్టర్

ఖమ్మం,మార్చి 30: (నేటినిజం ప్రతినిధి): కొణిజర్ల మండలంలో ఆకాల వర్షం వలన నష్టం జరిగిన మొక్కజొన్న పంటలను పరిశీలించటానికి అదనపు కలెక్టర్ స్నేహలత గురువారం కొణిజర్ల మండలం చిన్నమునగాల గ్రామంలో పరిశీలించారు,ఎంత నష్టం జరిగింది రైతుకి ప్రభుత్వం నష్టం జరిగిన పంటను పారదర్శికంగా చెయ్యాలి

,నష్టం జరిగిన పంటను జాగ్రత్తగా నమోదు చెయ్యాలి.అని ఎక్కువ నష్టం జరిగిన గ్రామాలకు అదనంగా వేరే మండల ఏఈవోస్ కు కూడా డ్యూటీలు వేసి 5 రోజులలోపు నమోదు పూర్తి చేసి రిపోర్ట్ ఇవ్వాలి అని ఆదేశించారు.కౌలు దారుల పేర్లు మాత్రమే నమోదు చెయ్యాలి అన్నారు.పంట పండించిన రైతుకు మాత్రమే నష్ట పరిహారం ఇవ్వాలి అని ప్రభుత్వం అదేశించడం జరిగింది అన్నారు.ఏఈవోలను ఉదయం కొంచం ముందుగా వచ్చి సెర్వే చేసుకోవాలి.11గంటల నుండి 3గంటల వరకు ఆఫీస్ వర్క్ చేసుకొని 3 గంటలనుండి 6 గంటలవరకు నష్టం అంచనా వెయ్యాలి,దీనికి రైతులు అందరు సంహరించాలి అని కోరారు.పంట వేసిన రైతు ఆదార్ కార్డు బ్యాంకు అకౌంట్ ఇస్తే సరిపోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్నేహలత, సీపీవో మండల స్పెషల్ ఆఫీసర్ ఏ.శ్రీనివాస్, జేడిఏ విజయ నిర్మల, ఏడీఏ వైరా బాబురావు, ఏంఏవో బాలాజీ, తాసిల్దార్ సైదులు, ఏఈవోస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల మండలంలో ఆకాల వర్షం వలన నష్టం జరిగిన మొక్కజొన్న పంటలను పరిశీలించటానికి అదనపు కలెక్టర్ స్నేహలత గురువారం కొణిజర్ల మండలం చిన్నమునగాల గ్రామంలో పరిశీలించారు,ఎంత నష్టం జరిగింది రైతుకి ప్రభుత్వం నష్టం జరిగిన పంటను పారదర్శికంగా చెయ్యాలి,నష్టం జరిగిన పంటను జాగ్రత్తగా నమోదు చెయ్యాలి.అని ఎక్కువ నష్టం జరిగిన గ్రామాలకు అదనంగా వేరే మండల ఏఈవోస్ కు కూడా డ్యూటీలు వేసి 5 రోజులలోపు నమోదు పూర్తి చేసి రిపోర్ట్ ఇవ్వాలి అని ఆదేశించారు.కౌలు దారుల పేర్లు మాత్రమే నమోదు చెయ్యాలి అన్నారు.

శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన సుడా చైర్మన్

ఖమ్మం,మార్చి 30: (నేటినిజం ప్రతినిధి): శ్రీరామనవమి సందర్భంగా గురువారం ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో 46వ డివిజన్ ట్రంకు రోడ్లో సీతారామ భక్త బృందం,ముస్తఫానగర్ లో శ్రీ గణేష్ సీతారామ శ్రీదేవి శరణ నవరాత్రి ఉత్సవ కమిటీ 18వ డివిజన్ ముస్తఫానగర్ సీతారాం నగర్ రోడ్ నెంబర్ 4లో, 7వ డివిజన్ టేకులపల్లి కెసిఆర్ టవర్స్, 8వ డివిజన్ వైయస్సార్ కాలనీ డబల్ బెడ్ రూమ్ కమిటీల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అనంతరం ట్రంక్